మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట



### యాస్పిరేషన్ బ్లాక్ ప్రగతిపై

## సమీక్షించిన నీతి ఆయోగ్ సీఈఓ

**నారాయణ పేట, నవంబరు 20 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాలోని యాస్పిరేషన్ బ్లాక్ పరిధిలోని నర్వ మండలంలో సూచించబడిన వివిధ విభాగాల ప్రగతి పై గురువారం నీతి ఆయోగ్ సీఈఓ సుబ్రహ్మణ్యం ఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నీతి ఆయోగ్ సీఈఓ అధ్యక్షతన జరిగిన ఈ వీసీకి కేంద్ర మంత్రిత్వ శాఖల కార్యదర్శులు, నీతి ఆయోగ్ అదనపు కార్యదర్శి రోహిత్ కుమార్ హాజరయ్యారు. నారాయణపేట జిల్లా కలెక్టరేట్ వీసీ హాల్ నుండి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 47వ కార్యదర్శుల సాధికార కమిటీ సమావేశంలో నర్వ బ్లాక్ ఇన్నోవేషన్ క్యాటగిరి ప్రాజెక్ట్ ప్రతిపాదనలపై చర్చించారు. నర్వ బ్లాక్ ఆరోగ్యం, వ్యవసాయం, విద్య, ఉద్యానవన, పశువైద్య విభాగాలలో మొత్తం 12 ప్రతిపాదనలు సమర్పించగా, వీటిలో విద్యా రంగం నుండి రెండు ప్రతిపాదనలు ఆమోదం పొందాయి. అవి ప్రాథమిక పాఠశాలల్లో డిజిటల్ ల్యాబ్‌ల స్థాపన నర్వ కేజీబీవీలో సౌరశక్తితో పనిచేసే వంటగది ఏర్పాటు ఈ రెండు ప్రాజెక్టుల కోసం మొత్తం రూ. 1.2 కోట్లు మంజూరు చేసినట్లు సమావేశంలో వెల్లడించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రాజెక్టుల పూర్తి వివరాలను తెలియజేశారు.




వీసీలో పాల్గొన్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

వీసీలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా విద్యా శాఖ అధికారి గోవిందరాజులు, యాస్పిరేషన్ బ్లాక్ సమన్వయకర్త బాలాజీ పాల్గొన్నారు.




మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

### జాతీయ రహదారి 44 పై

## ఘోర రోడ్డు ప్రమాదం

- ట్యాంకర్ ను ఢీకొన్న ట్రావెల్ బస్సు
- తప్పిన పెను ప్రమాదం

**జడ్చర్ల, నవంబర్ 20,ప్రభాతవార్త :** మహబూబ్‌గర్ జిల్లా జడ్చర్ల సమీపంలో 44వ జాతీయ రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హైడ్రోక్లోరిన్ యాసిడ్ లోడ్ తో వెళ్తున్న ట్యాంకర్ ను వెనుక నుండి జగన్ ట్రావెల్ బస్సు ఢీకొనడంతో ప్రమాదం సంభవించింది. ట్యాంకర్ లోని కెమికల్ మంటలు అంటుకోక పోవడంతో పెను ప్రమాదం తప్పింది. 26 మంది ప్రయాణికుల తో చిత్తూరు నుండి హైదరాబాద్ కు 26 మంది ప్రయాణికులతో బస్ బయలు దేరింది. ఈ క్రమంలోనే జడ్చర్ల పట్టణంకి చేరుకోగానే మాచారం ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద ముందుగా వెళుతున్న హైడ్రోక్లోరిక్ యాసిడ్ ట్యాంకర్ ను వెనక నుండి జగన్ ట్రావెల్ బస్సు వేగంగా ఢీకొంది. దీంతో ట్యాంకర్ లోని కెమికల్ లీక్ కావడంతో భారీ మొత్తంలో పొగ మంచు కమ్ముకున్నది. అయితే వెంటనే ఫైర్స్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకోవడంతో పెను ప్రమాదం తప్పింది.



సమావేశంలో అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్న కలెక్టర్ సంతోష్

### ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను

## త్వరగా పూర్తి చేయాలి

**గద్వాలటౌన్,నవంబర్ 20, ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను వేగవంతముగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు.గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణపు పనుల పురోగతిపై కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హల్‌లో అన్ని మండలాల ఎంపీడీఓలు, మున్సిపల్ కమీషనర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారిగా పనుల పురోగతిని అడిగి తెలుసుకొని వంద శాతం ఇంటి నిర్మాణ పనుల లక్ష్యాలను చేరుకోవాలని, ప్రత్యేక చొరవ తీసుకుని వివిధదశలలో ఉన్నవాటిని వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన ఇసుక అందుబాటులో వచ్చినందున పనులను వేగవంతం చేసి జిల్లాను రాష్ట్ర స్థాయిలో టాప్ టెన్‌లో నిలుపాలన్నారు.గద్వాల నియోజకవర్గంలో కొత్తగా 300 మంది లబ్ధిదారులకు ఎంపిక చేసి ప్రొసీడింగ్స్ అందించడం జరిగిందని, గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ అమలులో రాకముందే మార్కౌట్ పనులు పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే మంజూరు అయి నిర్మాణాలకు ఆసక్తి చూపని 1197మంది గృహలస్థానంలో కొత్త లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రతిపాదనలు అందజేస్తే అమోదించడం జరుగుతుందన్నారు.ఇట్టి పనులు అన్నింటిని సోమవారం వరకు పూర్తి చేయాలన్నారు. పురోగతిలో ఉన్న పనులను వేగంగా పూర్తిచేయాలని ఆదేశించారు.ఈకార్యక్రమంలో అదనపుకలెక్టర్ నర్సింగరావు,హౌసింగ్ పిడి శ్రీనివాస్‌రావు,డిపిఓ నాగేంద్రం,ఎంపీడీఓలు, మున్సిపల్ కమీషనర్లు, ఏపీవోలు పాల్గొన్నారు.

## రోడ్లపై ధాన్యం ఆరబెట్టొద్దు

- ఇబ్బందులకు గురవుతున్న వాహనదారులు
- ఎస్పీ జనకీ ధరావత్ సూచన

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 20,ప్రభాతవార్త :** రైతులు రోడ్లపై ధాన్యం ఆరబెట్టకూడదని మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ రైతులకు కీలక సూచనలు జారీ చేశారు. రోడ్లపై ధాన్యం మారపోసి ఆరబెట్టడం వల్ల వాహనదారులకు ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. ప్రత్యేకంగా, ధాన్యంపై నల్లని కవర్లు కప్పడం వాటిపై రాళ్ళని పెట్టడం వల్ల రాత్రి వేళల్లో వాహనదారులు ముందున్న అడ్డంకి గుర్తించలేక, భారీ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.ఎస్పీ మాట్లాడుతూ"జిల్లాలో అనేక రహదారులు వ్యవసాయ క్షేత్రాలకు ఆనుకుని ఉండటం వల్ల కొందరు రైతులు రోడ్లపైనే ధాన్యం ఆరబెడుతున్నారని, దీంతో ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు తెస్తోందన్నారు. దయచేసి రోడ్లపై ధాన్యం ఆరబెట్టకుండా గ్రామాల్లో ఉన్న ఆరబెట్టే యార్డులు, ఖాళీ ప్రదేశాలు వినియోగించాలి. ప్రజల భద్రత అందరి బాధ్యత" అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పోలీసు శాఖ గ్రామాల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ రైతులకు సూచనలు అందజేస్తోంది. రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం ద్వారా జరిగే ప్రమాదాల బాధ్యత రైతులపైనే నమోదవుతుందని కూడా ఎస్పీ తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల తగ్గింపునకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు, రైతులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.



### ఇబ్బందులు కల్పించకుండా

# పంటను కొనుగోలు చేయాలి

- వడ్లు కొన్న వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసి రైతుకు రసీదు ఇవ్వాలి
- వడ్లు 17 శాతం తేమ ఉంటే సరిపోతుంది
- గత సీజన్లో ఇచ్చిన వడ్లను త్వరగా మిల్లింగ్ చేసి ఎఫ్.సి.ఐ.కి ధాన్యం అప్పగించాలి
- ఇందిరా మహిళా శక్తి చీరను 18 సంవత్సరాలు దాటిన ప్రతి పేద మహిళకు అందించే విధంగా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

వనపర్తి ప్రతినిధి, నవంబరు 20 ప్రభాతవార్త: రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ఇబ్బందులు కల్పించకుండా కొనుగోలు చేసి డబ్బులు త్వరగా అందే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారుల పై ఉందని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. గురువారం ఉదయం వనపర్తి జిల్లా ఐడిఓసి సమావేశ మందిరంలో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి వరి కొనుగోలు పై ఐకేపి, సహకార సంఘం కొనుగోలు కేంద్రాల యజమానులు, రైస్ మిల్లర్లు, ఎపియంలతో సమీక్ష నిర్వహించారు. రైతులు వడ్లు కొనుగోలు కేంద్రానికి వడ్లు తెచ్చినప్పుడు 17 శాతం తేమ శాతం, తాలు, మట్టి లేకుండా చూసుకొని తూకం చేసి అక్కడే రైతుకు రషీదు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ అలా జరగడం లేదని, రైతులు రైస్ మిల్లు చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు నుండి వడ్లు కొన్న వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసి రైతుకు రసీదు ఇవ్వాలనీ, ట్యాబ్ ఎంట్రీ చేయకుండా వడ్లు లారీ ఎక్కించవద్దని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక ప్రభుత్వ అధికారిని నియమించాలని, అదేవిధంగా కొనుగోలు కేంద్రానికి ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి సమస్య ఎక్కడ వచ్చిన తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వనపర్తి జిల్లాలో 202021 నుండి మిల్లర్లు దాదాపు 400 కోట్ల రూపాయల ధాన్యం ప్రభుత్వానికి అప్పగించాల్సి ఉందని, వాటిని వెంటనే అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను సూచించారు. ధాన్యం ఇవ్వని మిల్లుల పై రెవెన్యూ రికవరి యాక్టు ప్రయోగించాలని సూచించారు. మిల్లర్లు తమ సూపర్వైజర్ల ద్వారా కొనుగోలు కేంద్రాలకే వెళ్లి తేమ శాతం చూసుకోవాలని, రైతులకు తేమ పేరుతో ఇబ్బందులు పెట్టవద్దని సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వివరిస్తూ వనపర్తి జిల్లాలో వానకాలం వరి ధాన్యం దాదాపు 4.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అయ్యిందని, అందులో నుంచి దాదాపు 3.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందన్నారు. దీనికి అనుగుణంగా జిల్లాలో మొత్తం 396 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు చేసి ఇప్పటి వరకు 330 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు మంత్రి దృష్టికి తెచ్చారు. కొల్లాపూర్ ప్రాంతంలో వరి కోతలు ఆలస్యంగా ప్రారంభంచినందున మిగిలిన కొనుగోలు కేంద్రాలు త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 33 వేల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేయడం జరిగిందని ఇందులో ఇప్పటివరకు 18 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ట్యాబ్ లో ఎంట్రీ చేసినట్లు తెలిపారు. వనపర్తి జిల్లాలో మొత్తం 173 రైస్ మిల్లులు ఉండగా ఈ సంవత్సరం 81 మిల్లులకు ధాన్యం కేటాయించేందుకు అనుమతించడం జరిగిందన్నారు. మిగిలిన మిల్లులు సకాలంలో ధాన్యం అప్పగించనందున ధాన్యం కేటాయించడంలేదని, 39 మిల్లులపై కేసులు సైతం నమోదు చేసినట్లు మంత్రి దృష్టికి తెచ్చారు. మిల్లుకు ధాన్యం కేటాయించాలంటే ముందుగా కనీసం 10 శాతం బ్యాంకు గ్యారంటీ ఇవ్వాల్సి ఉంటుందని కానీ ఇప్పటివరకు కేవలం 46 మిల్లులు మాత్రమే బ్యాంకు గ్యారంటీ ఇచ్చినట్లు చెప్పారు. స్పందించిన స్థానిక - మిగతా4లో..



సమావేశానికి హాజరైన రైస్ మిల్లర్లు, అధికారులు, మహిళలు




వరి కొనుగోలు సమీక్ష సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే మెగారెడ్డి, ఆదర్శ సురబి



కొండ దిగువన భక్తజనం

### కురుమూర్తి పుణ్యక్షేత్రానికి

## పోటెత్తిన భక్తజనం

**చిన్నచింతకుంట, నవంబరు 20 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రాంత పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా కొలువబడుతున్న శ్రీ కురుమూర్తి స్వామి పుణ్యక్షేత్రానికి భక్తులు పోటెత్తారు. గురువారం కార్తీక మాసం చివరి అమావాస్య కావడంతో జిల్లా నలుమూలల నుంచే కాకుండా పల్లె ప్రాంతాల నుంచి ఆటోలు, ద్విచక్ర వాహనాలు, ఎడ్లబండ్లతో పాటు కాలినడకన స్వామివారి కొండకు భక్తులు ఉదయాన్నే చేరుకున్నారు. కొండ దిగువ నుంచి స్వామివారి సన్నిధి వరకు ప్రధాన మెట్లపై బారులు తీరారు. గోవిందా.. గోవిందా కురుమూర్తి వాస గోవిందా అంటూ స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కొండ దిగువన జాతర సముదాయం యాత్రికులతో సందడిగా మారింది. బ్రహ్మోత్సవాలు ముగిసిన జాతర కొనసాగుతుండడంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు.మిఠాయి,ఫ్యాన్సీ,మట్టి గాజుల దుకాణాలు యాత్రికుల కొనుగోళ్లతో రద్దీగా మారాయి. రంగులరాట్నాల వద్ద యువతి యువకులు, చిన్నారుల కోలాహలం కనిపించింది.

## సంకోచం,భయం వద్దు..

- రాతపూర్వకంగా లేదా మాటలతో తెలుపండి
- సమస్యలు అభిప్రాయాలు చెప్పండి
- విద్యార్థులకు కలెక్టర్ విజయేంద్ర బోయి సూచన
- విజయవంతంగా లిసన్ టు చిల్డ్రెన్

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 20,ప్రభాతవార్త;** జిల్లాలో గురువారం అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా యూనిసెఫ్ సహకారంతో ప్రయోగాత్మకంగా లిసెన్ టు చిల్డ్రన్ కార్యక్రమం అన్ని మండలాల,నగరపాలక సంస్థ,మున్సిపాలిటీలలో 22 చోట్ల విజయవంతంగా నిర్వహించారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల,ఆర్.వి. ఎం.మెట్టుగడ్డలలో .."లిసెన్ టు చిల్డ్రన్" ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పర్యవేక్షించి మాట్లాడారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బాల బాలికలతో మాట్లాడుతూ బాల బాలికలు పాఠశాల,ఇంటి లో,పరిసరాల్లో, వ్యక్తిగత సమస్యలు - మిగతా4లో..



తమ అభిప్రాయాలు సూచనలు సలహాలు రాసి వివరిస్తున్న విద్యార్థులు



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్రబోయి



కేసు నమోదు చేసి ఆటోను అదుపులోకి తీసుకున్న పోలీసులు

### ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘిస్తే

## కఠిన చర్యలు తప్పవు

- 18 మంది స్కూల్ పిల్లలను ఎక్కించుకున్న ఆటోపై కేసు నమోదు
- పిల్లల ప్రాణాలకే ప్రథమ ప్రాధాన్యత
- చిన్న నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదానికి దారితీస్తుంది
- రూరల్ ఎస్సై, ట్రాఫిక్ ఎస్సై సంయుక్త తనిఖీలు
- వాహనాన్ని ఆర్టీవోకు అప్పగించి చట్టపరమైన చర్య

**వనపర్తి, నవంబరు 20 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో గురువారం వనపర్తి రూరల్ పోలీసుల నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో ఓ ఆటోలో సామర్థ్యానికి మించి 18 మంది రాక్ వుడ్ స్కూల్ పిల్లలను ప్రమాదకరంగా తీసుకెళ్తున్న ఆటోను రూరల్ ఎస్సై, ట్రాఫిక్ ఎస్సైలు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని, వాహనంపై కేసు నమోదుచేసి ఆర్టీవో విభాగానికి అప్పగించారు.వనపర్తి పోలీసులు ప్రజలకు పాఠశాలవిద్యార్థులను తరలించే ప్రతిడ్రైవర్,వాహన - మిగతా4లో..

# బాధితులకు సత్వర న్యాయం అందించాలి

**-ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం అందించాలి..**

**-నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 20 ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం అందించాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ, పీసీఆర్ 1955,పీఓఏ యాక్ట్1989 అమలుపై సమీక్షా సమావేశంలో నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ చైర్మన్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, శాసనమండలి సభ్యులు కుచుకుళ్ళ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, సమక్షంలో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో విచారణ వేగంగా పూర్తి చేసి ఛార్జ్ షీట్ వేస్తే, బాధితులకు న్యాయంతో పాటు ప్రభుత్వ నిబంధనల మేరకు పరిహారం వెంటనే అందజేసి, పేద ప్రజలకు సరైన అవగాహన కల్పించి ఎస్సీ ఎస్టీల అభ్యున్నతికి కృషి చేయాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అధికారులకు సూచించారు. అన్ని సంక్షేమ పథకాలలో ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఎస్సీ ఎస్టీ యువతకు స్వయం ఉపాధి పథకాలను వినియోగించుకునేలా ప్రోత్సహించాలని, అందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించాలని అధికారులు సూచించారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలపై దాడులు జరిగిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, పరిహారంగా బాధితులకు రూ.25వేలు చెల్లించేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సంబంధిత ఆధికారులను ఆదేశించారు. అలాగే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు బాధితులకు ప్రభుత్వ ఉత్తర్వులు, చట్టం ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు అయిన వెంటనే రూ.25వేల పరిహారం చెల్లించి, చార్జీషీటు దాఖలు అయ్యాక 50 శాతం, కేసు పూర్తి అయ్యాక మిగతా మొత్తం చెల్లించేలా చూడాలన్నారు. శాసనమండలి సభ్యులు కుచుకుళ్ళ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ డివిజన్ పరిధిలోని భూ సంబంధిత తగల విషయంపై కమిటీ దృష్టికి తీసుకువచ్చారు వెంటనే సమస్యలను పరిష్కరించి ఎస్సీలకు న్యాయం జరిగేలా కృషి చేయాలని పోలీసులు రెవిన్యూ శాఖ అధికారులకు ఆయన సూచించారు. ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఆయా నియోజకవర్గాల పరిధిలోని ఎస్సీ, ఎస్టీ కేసులకు సంబంధించిన వివరాలు భూతగాదాలు బాధితుల నష్టపరిహారం సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. సలహాలు సూచనలను ఎస్సీ, ఎస్టీ కమిటీకి తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు సత్వర న్యాయం జరిగేలా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యేలు ఈ సందర్భంగా తెలిపారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మల్లురవి

**ఎస్సీ, ఎస్టీల కేసుల సత్వర పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి : జిల్లా కలెక్టర్**

నాగర్‌కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఇప్పటికి 234 ఎస్సీ, ఎస్టీ ఫిర్యాదులు అందగా అందులో 219 కేసులు అట్రాసిటీ కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు వివరించారు. వాటిలో 170 కేసులకు చార్జీషీటు వేయడం దాఖలు అయ్యిందని, ఇప్పటివరకు 219 కేసులకు పరిహారం మంజూరు చేయడం జరిగిందని, 19 కేసులు పెండింగ్లో ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. మిగతా కేసులకు త్వరగా చార్జీషీటు వేసే విధంగా చూడాలని పోలీసుశాఖను సూచించారు. పోలీసు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించిన నష్టపరిహారం న్యాయపరమైన సమస్యలను వేగవంతంగా పరిష్కరించేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు. మిగతా కేసులకు త్వరగా చార్జీషీటు వేసే విధంగా చూడాలని పోలీసుశాఖను సూచించారు. అదేవిధంగా రెవెన్యూ, పోలీసుశాఖ సిబ్బంది గ్రామాల్లో సివిల్ రైట్స్ దినం నిర్వహించి ఎస్సీ, ఎస్టీ హక్కులపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. అందుకు సంబంధించి నివేదికను జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖకు అందచేయాలని సూచించారు. అంటరానితనం, షెడ్యూల్ కులాలు, జాతుల వారిపై దాడులు నివారించేందుకు జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ పనిచేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో కాంపోనెంట్ కింద విడుదలైన నిధులు, వివరాలను ఆయా శాఖల అధికారులు మానిటరింగ్ కమిటీకి వివరించారు. ప్రతి విభాగం తన పనితీరు నివేదికను సమర్పించగా, కమిటీ సభ్యులు - మిగతా4లో..

## అయ్యప్పస్వాములకు ఆర్థిక సహాయం



చెక్కును ఆర్థిక సహాయంగా అందజేస్తున్న టీఎం గౌడ్

**భూత్పూర్,నవంబర్ 20,ప్రభాతవార్త :** భూత్పూర్ అయ్యప్పస్వాములకు బీఆర్ఎస్ నేత టి మురళీధర్‌గౌడ్-భవానీ దంపతులు రు.50వేల ఆర్థిక సహాయాన్ని అయ్యప్పస్వాములకు గురువారం అందించారు.భూత్పూర్ పట్టణ కేంద్రంలోని మునిరంగస్వామి ఆలయంలో సన్నిధానంలో ఉంటున్న అయ్యప్పభక్తులకు మురళీధర్‌గౌడ్-భవానీ దంపతులు రు.50వేల చెక్కును అందజేశారు.స్వాముల నిత్యాన్నదానం ఇతర పూజ సామాగ్రికి ఈ ఆర్థిక సహాయాన్ని వినియోగించాలని విరాళదాత టీఎం గౌడ్ అయ్యప్ప స్వాములను సూచించారు.బీఆర్ఎస్ నేత టీఎం గౌడ్ ఉదారత్యాన్ని పలువురు బీఆర్ఎస్ నేతలు ప్రశంసించారు.గురువారం అయ్యప్పస్వాములకు భూత్పూర్ మండల సీనియర్ జర్నలిస్టు ర్యాసన్ యాదగిరి-మంజుల దంపతులు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు,మున్సిపల్‌మాజీ చైర్మన్ సత్తూర్ బస్వ రాజ్‌గౌడ్‌తో పాటు ఇతర బీఆర్ఎస్ నాయకులు మొల్గర నర్సింహులుగౌడ్,మేకల సత్యనారాయణ,గడ్డం ప్రేమ్‌కుమార్, గడ్డం రాములు,గడ్డం డీలర్ నర్సింహులు,సత్తూర్ అశోక్‌గౌడ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ భూత్పూర్ మండల ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు గోనె సంచులు ఇవ్వాలని నిరసన



గోనెసంచులు ఇవ్వాలని నిరసన తెలుపుతున్న రైతులు

**దామరగిద్ద, నవంబరు 20 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల పరిధిలోని ముస్తాపేట,గడిమునకాన్ పల్లి,నర్సాపూర్,లోకుర్తి, ఆశన్ పల్లి తదితర గ్రామాల్లో వరి కల్లాల నుండి కొనుగోలు కేంద్రాల వద్దకు తరలించుటకు పాతపద్ధతిలో రైతులకు గోనేసంచులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం రైతులు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ముస్తాపేటలో చేపట్టిన నిరసన కార్యక్రమం లో ఆ సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ మాట్లాడుతూ రైతులకు నేరుగా గన్నీబ్యాగ్‌లు ఇవ్వకపోవడం వలన రవాణా చార్జీలు అదనంగా అవుతున్నాయని కొనుగోలు కేంద్రాల దగ్గర రైతుల దగ్గర నాలుబైకిలోల ఆరువందల గ్రాములు పెట్టి తూకలువేయాలని నిబంధన ఉన్నప్పటికీ కేంద్రాల నిర్వాహకులు మాత్రం మిల్లుల దగ్గర మాకు తరుగా వస్తదనే నెపంతో మిల్లర్లు, కేంద్రాల నిర్వాహకులు కుమ్మక్కాయ్ రైతులను నిలువునా దోస్తున్నారని అన్నారు. సంబంధిత అధికారులు మిల్లుల దగ్గర వే బ్రిడ్జి కాంటాలను పరిశీలించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇబ్బంది కల్గించే పద్ధతికి స్వస్తి చెప్పి రైతులకు కల్లాల నుండి ధాన్యాన్ని తరలించుటకు సరిపడా గోనెసంచులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మహేష్ కుమార్ గౌడ్, లాలప్ప, నర్సిహ్మా, సాయిలు, హన్మంతు, బాబు, సంజీవ్, గోవింద తదితరులు పాల్గొన్నారు.

## భూత్పూర్ ఎంపీడీఓలో బాలల హక్కుల దినోత్సవం




బాలల హక్కుల దినోత్సవంలో పాల్గొన్న మండల అధికారులు,వైద్యాధికారులు,విద్యార్థిని విద్యార్థులు

**భూత్పూర్,నవంబర్ 20,ప్రభాతవార్త :** బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా గురువారం భూత్పూర్‌లోని ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులు,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారిణి ఉషారాణి, మండల రెవెన్యూ అధికారి కిషన్‌నాయక్,జిల్లా ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ భాస్కర్ నాయక్,జిల్లా స్త్రీ,శిశుసంక్షేమశాఖ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి,మండల స్పెషలాఫీసర్ వేణుగోపాల్,భూత్పూర్ ఎంపీడీఓ ఉమాదేవి,ఎంపీఓ శ్రీదేవి,మండల పీహెచ్‌సీ ఎంఓ డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్,యునాని వైద్యులు డాక్టర్ మొహ్మద్ జహీరొద్దిన్ పోలీస్ ఎస్సై చంద్రశేఖర్ హాజరయ్యారు.బాలల హక్కులు,వారి ఆరోగ్య పరిరక్షణ చర్యల్ని గూర్చి జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి భాస్కర్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు సదాచార లక్షణాలు అలవర్చాలని సూచించారు.బాలలు చిన్నతనం నుంచి హైజీనిక్ హ్యాబిట్స్‌కు అలవాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాధిక,పీహెచ్‌సీ హెచ్ఎ శ్రీనివాస్ ఇతర అధికారులు,ఉద్యోగులు,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

**దేవరకద్ర, నవంబరు 20 ప్రభాతవార్త:** విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన దేవరకద్ర మండల స్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలు గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీలలో శిశు స్థాయిలో తపోవన్ పాఠశాలకు చెందిన అభిమన్యు రెడ్డి ప్రథమ స్థానంలో, నిత్యశ్రీ ద్వితీయ స్థానంలో, జస్వంత్ తృతీయ స్థానంలో బహుమతి సాధించారు. మాధ్యమిక స్థాయిలో తపోవన్ పాఠశాలకు చెందిన సాయి శ్రావణి ప్రథమ స్థానంలో, రేవంత్ రెడ్డి ద్వితీయ స్థానంలో, స్నిగ్ధ తృతీయ స్థానంలో గెలుపొందారు. ఉన్నత స్థాయిలో తపోవన్ పాఠశాలకు చెందిన సాయి వర్ష ద్వితీయ స్థానంలో, హర్షిత తృతీయ స్థానంలో గెలుపొందారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు ఈనెల 23వ తేదీ ఆదివారం రోజు జరిగే జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. గెలుపొందిన విద్యార్థులకు విశ్వహిందూ పరిషత్ జిల్లా పూర్వ అధ్యక్షులు గుద్దేటి చంద్రయ్య, చెన్నారెడ్డి చేతులమీదుగా బహుమతులు అందుకున్నారు. గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ వర్కుట్టి నిరంజన్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్య, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు

**కుంభం శివకుమార్ రెడ్డి, విజయకుమార్**

**నారాయణ పేట, నవంబరు 20 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంలో జిల్లా గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, ముగ్గుల పోటీ, చిత్రలేఖనం, దేశభక్తి పాటల పోటీలలో విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం జరిగింది. గ్రంథాలయాలు నిజమైన విజ్ఞాన బాండాగారాలని, పుస్తక పఠనం ద్వారా చిన్ననాటి నుండే జ్ఞానం పెరుగుతుందని మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ వార్ల విజయకుమార్ అన్నారు. ముఖ్య అతిథులుగా హాజరైన వారు గ్రంథాలయాల ద్వారా పోటీ పరీక్షలకు ఉపయోగకరమైన పుస్తకాలతో పాటు ప్రపంచ విషయాలను తెలుసుకోవచ్చని, ప్రతి విద్యార్థి పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ సదాశివా రెడ్డి, లైబ్రరీ కార్యదర్శి ఎం.ప్రతాప్, మాజీ మార్కెట్ చైర్మన్ బండి వేణుగోపాల్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సలీం, మార్కెట్ డైరెక్టర్ శరణప్ప, ఆర్టీసీ డైరెక్టర్ పోషల్ రాజేష్, గుండ్ మల్, మాజీ సర్పంచ్ సురేష్ రెడ్డి, కోస్గి మాజీ సర్పంచ్ శ్రీలత, నరేందర్, లైబ్రేరియన్ శిల్ప, రాంమోహన్, శ్రీకాంత్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రోసిడింగ్‌ల పంపిణీ - లబ్ధిదారుల్లో హర్షం



ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ అందజేస్తున్న దృశ్యం

**ఊట్కూర్, నవంబరు 20 ప్రభాతవార్త :** మంత్రి వాకిటి శ్రీహరి సూచనల మేరకు ఊట్కూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రోసిడింగ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాలకు గాను మొత్తం ప్రోసిడింగ్‌లు కేటాయించబడగా, ఊట్కూర్ గ్రామానికి 16, నాగిరెడ్డిపల్లికి 5, ఒబులాపురానికి 4, అవసలోనిపల్లికి 3 ప్రోసిడింగ్‌లు మంజూరు చేసి లబ్ధిదారులకు అందజేశారు. ఇండ్ల పత్రాలు అందడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విగ్నేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల గృహ కలను సాకారం చేస్తోందని చెప్పారు. గ్రామ అధ్యక్షుడు లింగం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్, మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి, కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ మోట్కూర్ బాల్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి మన్నెమ్మ, మైనార్టీ నాయకులు, కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ రెహమాన్, అర్షాద్, అంజాద్ తదితరులు లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలుపుతూ కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరింత మందికి చేర్చేందుకు నాయకులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు భారీగా పాల్గొన్నారు.

# సమష్టి కృషితో గ్రామపంచాయతీ ఎన్నికల పకడ్బందీగా నిర్వహిస్తాం

**నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్లు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 20 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు జిల్లాల యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలకు సూచించారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర, ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్లు, ఎస్పీలతో స్థానిక సంస్థల ఎన్నికలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, నాగర్ కర్నూల్ కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ గ్రామ పంచాయతీల ఓటరు జాబితా సవరణ, తుది ప్రచురణపై చర్చించారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సౌకర్యాలు, సాంకేతిక ఏర్పాట్ల సన్నద్ధతపై అధికారుల అభిప్రాయాలను స్వీకరించారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో భద్రతా ఏర్పాట్లు, కేంద్ర బలగాల మోహరింపు, ఎన్నికల కోడ్ అమలు, ఖర్చుల పర్యవేక్షణ, బ్యాలెట్ పత్రాల సన్నద్ధత, శిక్షణ ఏర్పాట్లపై ప్రధానంగా అధికారులు సూచనలు సలహాలతో పాటు వివిధ జిల్లాల కలెక్టర్లతో సలహాలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్‌కర్నూలు జిల్లాలోని 20 మండలాల పరిధిలో ఉన్న ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై కలెక్టర్ ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినికి వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల అధికారి సూచనల మేరకు జిల్లాలో సిబ్బంది, భద్రతాపరమైన అంశాలపై తీసుకుంటున్న జాగ్రత్తలు తదితర వివరాలను ఎస్పీ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి వివరించారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ఓటర్ జాబితా పక్కగా నిర్వహించి ఎన్నికలను సజావుగా నిర్వహించేలా జిల్లాలు చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, డిప్యూటీ సిఈఓ గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యు మూడవ మహాసభలను జయప్రదం చేయండి




వాల్ పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

**దామరగిద్ద, నవంబరు 20 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల కేంద్రంలోనీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నారాయణపేట జిల్లా పిడిఎస్ యు 3వ మహాసభలను అనేక మంది విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలి అని ప్రచారం నిర్వహించారు. 3వ మహాసభ వాల్ పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ యు మండల అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ దేశంలో,రాష్ట్రంలో పేద విద్యార్థులకు అందరికీ ఉచితమైన నాణ్యమైన విద్యను అందించాల్సిన ప్రభుత్వాలు ఆ బాధ్యత నుండి క్రమంగా తప్పుకుంటున్న పరిస్థితి ఉన్నది. గత ప్రభుత్వం మొదలుకుని నేటి ప్రభుత్వం వరకు ప్రభుత్వ విద్య సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. విద్యార్థులకు గత 5సంవత్సరాలుగా కనీసం ఇవ్వాల్సిన స్కాలర్షిప్ రియాబర్స్మెంట్ ను కూడా ఇవ్వకపోవడం సిగ్గుచేటని వారు అన్నారు. వెంటనే స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలని అన్నారు. అలాగే ప్రభుత్వ విద్యాలయాలలలో నాయనమైన విద్యను అందించే విధంగా చర్యలు తీసుకొని ప్రభుత్వ విద్య సంస్థలను బలోపేతం చేయాలని అన్నారు. అదే విధంగా విద్యార్థులు చదువుకోవడం కోసం వారి స్థానిక గ్రామాల నుండి పాఠశాలకు, కళాశాలలకు రావడంలో ఆర్టీసీ బస్సు సౌకర్యం కూడా లేదు అని అలాగే బస్సు పాస్ ఛార్జీలను తీవ్రంగా పెంచడంతో విద్యార్థులు బస్సు పాసును కట్టుకోవడంలో కూడా తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని అన్నారు. కా చర్యలు తీసుకొని విద్యార్థులకు అనుకూలంగా ఆర్టిసి బస్సులు నడిపించాలని వారు అన్నారు. వీటన్నిటి సమస్యల పైన దీర్ఘ కాలికంగా పోరాటం చేస్తున్న ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఈనెల 22,23 నారాయణపేట జిల్లా 3వ మహాసభలను నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించనుంది. సభలకు అనేకమంది విద్యార్థులు మేధావులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు మండల నాయకులు మహిపాల్, మోహన్ తోపాటు మిగితా నాయకులు పాల్గొన్నారు.

## బాలల అభిప్రాయాలు విందాం.. ప్రణాళికలు రచిద్దాం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

**చిన్న చింతకుంట, నవంబరు 20 ప్రభాతవార్త :** నేటి సమాజం పై బాలల అభిప్రాయాలు విని వాటిని అమలుకు శ్రీకారం చుట్టుదామని ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, తహసిల్దార్ ఎల్లన్న, మండల విద్యాధికారి మురళీకృష్ణ లు తెలిపారు. జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశాల మేరకు గురువారం బాలల దినోత్సవం సందర్భంగా మండల మహిళా సమాఖ్య సమావేశ హాల్ లో బాలల అభిప్రాయాలు విందాం.. అమలు చేద్దాం అనే కార్యక్రమాన్ని రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా యూనిసెఫ్ సూచనలు మేరకు జిల్లాలో విద్యార్థుల ఆశయాలు, ఆకాంక్షలను, అభిప్రాయాలను తెలుసుకొని వాటికనుగుణంగా పాఠశాల, గ్రామాలు, మండలాలను సౌకర్యవంతంగా, స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించడానికి ప్రణాళికలను రూపొందించడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని అధికారులు తెలిపారు. మండలంలోని వివిధ పాఠశాల నుంచి 80మంది విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థుల తమ జీవన అనుభవాలు, భద్రత, గ్రామ పరిస్థితులు, అభివృద్ధిపై అభిప్రాయాలను వ్యక్తపరిచారు. గ్రామాలలో మెరుగైన రవాణా సౌకర్యాలు, మద్యరహితంగా గ్రామాలను తీర్చిదిద్దడం వంటి అంశాలపై విద్యార్థులు తమ అభిప్రాయాలను తెలిపారు. విద్యలో రాణిస్తూనే సమాజం పట్ల అవగాహన కలిగి ఉన్నప్పుడే విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తారని అధికారులు తెలిపారు. బాలల అభిప్రాయాలు భవిష్యత్ ప్రణాళికలు గ్రామ అభివృద్ధి లో కీలకంగా మారుతాయని వారు తెలిపారు. బాలలకు భద్రతా సౌకర్యాలు, అవకాశాలను అందించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో బాలల అభిప్రాయాలు విందాం.. అమలు చేద్దాం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతోనే వడ్ల కొనుగోలు

**ప్రోటోకాల్ ఫ్లెక్సీలో ప్రధాని మోడీ ఫోటో పెట్టాలి**



వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న రామాంజనేయులు

**ఇటిక్యాల నవంబర్ 20, ప్రభాతవార్త;** కేంద్ర ప్రభుత్వ నిధులతో రైతులు పండించిన వరి ధాన్యాన్ని సెంటర్ల వద్ద కొనుగోలు చేస్తుందని అలాగే వరి కొనుగోలు ప్రారంభించే సెంటర్ల వద్ద ప్రోటోకాల్ ఫ్లెక్సీలో ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో ఏర్పాటు చేసేలా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు రామాంజనేయులు అన్నారు. గురువారం కొండేర్ గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షులు జగదీష్ రెడ్డిలతో కలసి వడ్లు కొనుగోలు కేంద్రాన్ని జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు రామాంజనేయులు పరిశీలించారు. ఈసందర్భంగా బిజెపిపార్టీజిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఐకెపి సెంటర్లలో కేంద్ర ప్రభుత్వం నిధులతో రైతులు పండించిన వరిధాన్యాన్ని సెంటర్లవద్ద కొలుగోలు చేయ్యడ జరుగుతుందనీ రైతులు తమ వరి ధాన్యాన్ని తేమశాతం17 ఉండేలా ఆరబెట్టుకొని వడ్ల కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న మద్దతు రేటు ఏ గ్రేడ్ రకం క్వింటాలుకు 2. నేల 389 రూపాయలు.సాధారణ రకం వడ్లకు 2. వేల 369 రూపాయలును కేంద్ర ప్రభుత్వం రైతులకు చెల్లిస్తుందన్నారు. అదేవిధంగా రైతులకు వడ్ల కు గొనె సంచులు, సుతులి,హమాలీ చార్జీ, కేంద్రమే భరిస్తుందని వెంటనే ఆ ఫ్లెక్సీలలో నరేంద్ర మోడీ ఫోటో ఉండేటట్లు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సొమ్ము ఒకడిది సోకు ఒకడిది అన్నట్టుగా ఇక్కడ ఈ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కే.కే. రెడ్డి. సీనియర్ నాయకులు ఎగ్ బోటే రవి. బీజేవైఎం నాయకుడు బిసన్న. కృష్ణ. ఏఈఓ తదితరులు పాల్గొన్నార

## కంకర మిషన్ దూళితో పంటలకు ముప్పు

**అనుమతులు రద్దు చేయాలని**

**కలెక్టర్ సిక్తా పట్నాయక్ కి రైతులు వినతి పత్రం**

**మద్దూరు శివారు రైతుల ఆవేదన**



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**మద్దూరు, నవంబరు 20 ప్రభాతవార్త :** మద్దూరు శివారులోని సర్వే నెంబర్ 110 పట్టా భూముల ప్రాంతంలో ఇటీవల ఏర్పాటు చేసిన కొత్త కంకర మిషన్.. మొదటి రోజునుంచే తీవ్ర వివాదానికి దారి తీసింది.మిషన్ పనిప్రారంభమైన వెంటనే దుమ్ము-ధూళి భారీగా ఎగిసి పంట పొలాలపై కమ్ముకుపోవడంతో, పంటల నాశనం ప్రమాదం పెరిగిపోయిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయమే తమ బతుకుదెరువు అని చెబుతున్న రైతులు, మా భూములు పాడైతే.. మా బతుకులే పాడవుతాయి" అని మండిపడుతున్నారు. కొత్త మైనింగ్ ప్రాంతంలో సర్వే నంబర్ 110, 108,109,107, 124సర్వే నెంబర్లలో 200 ఎకరాల పంట పొలాల రైతులు ఆవేదన చెందుతున్నారు. జరుగుతున్న బ్లాస్టింగ్ ప్రభావం వల్ల మా పంట పొలాల్లో బోర్లు దెబ్బతినడం, నేల కంపించడం వల్ల పంటలే కాక పక్కనే ఉన్న ఇదే ప్రాంతంలో నూతనంగా ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నిర్మాణం పక్కనే చర్చి, దేవాలయాలు మైనింగ్ బ్లాస్టింగ్ వలన వైబ్రేషన్లతో విద్యార్థులకు ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. చదువు వాతావరణం ఉండవలసిన ప్రదేశంలో శబ్దాలతో విద్యార్థుల చదువులకు దెబ్బ పడుతుందని మాట్లాడారు.ఈసమస్యను అతి కీలకంగా భావించిన రైతులు గురువారం కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను కలిసి వినతి పత్రంలో అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు నిర్జింత చందు, తలారి రాములు, వెంకటప్ప, ఆంజనేయు లు, మ్యాతరి శేఖర్, నిర్జింత శ్రీనివాస్, మహేందర్, నిర్జింత నారాయణ, అంజప్ప, నాగేందర్ గౌడ్, టి.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులపై ప్రేమానురాగాలు చూపించాలి:సీడీపీఓ భాగ్యమ్మ



వయో వృద్ధులను సన్మానిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, నవంబర్ 20 ప్రభాతవార్త:** జన్మనిచ్చిన తల్లిదండ్రులపై ప్రేమానురాగాలను చూపించి వారిపై బాధ్యతతో మెలుగాలని సీడీపీఓ భాగ్యమ్మ పేర్కొన్నారు. గురువారం వయోవృద్ధుల అవగాహన కార్యక్రమం అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించగా సీడీపీఓ భాగ్యమ్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీడీపీఓ భాగ్యమ్మ మాట్లాడుతూ 60 సంవత్సరాలపై బడిన వృద్ధులను సీనియర్ సిటిజన్‌గా ప్రభుత్వం గుర్తిస్తుందని ప్రతి ఒక్కరూ వృద్ధులపై మమకారాన్ని చూపించి వారికి అందుబాటులో ఉండి వారికి కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేసి వారికి వృద్ధాప్యంలో తోడుండాలని ఆమె సూచించారు. చిన్నారులకు పెద్దలపై గౌరవం పెరిగే విధంగా పెంచుతూ పెద్దలపై ప్రేమ అభిమానాలను కలిగే విధంగా నడవడికను నేర్పించాలని ఆమె గుర్తు చేశారు. అనంతరం వయోవృద్ధులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో రజియా బేగం, జరీనా బేగం, గౌసియా బేగం, మహేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భూత్పూర్‌లో అమావాస్య అన్నదానం



భూత్పూర్ చౌరస్తాలో అన్నదానం నిర్వహిస్తున్న మాజీ సర్పంచి బి రమాకాంత్‌రావు

**భూత్పూర్,నవంబర్ 20,ప్రభాతవార్త :** కార్తీక అమావాస్య సందర్భంగా అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో భూత్పూర్ పట్టణానికి చెందిన మాజీ ఉప సర్పంచి బి రమాకాంత్‌రావు నేతృత్వంలో భూత్పూర్ చౌరస్తాలో భక్తులు,సామాన్య జనాలకు ప్రత్యేక అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నదాత రమాకాంత్‌రావు మాట్లాడుతూ ప్రతీ అమావాస్యకు సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం నిరవధికంగా జరుగుతోందని అన్నారు.అన్ని దానాల కంటే అన్నదానం మహాగొప్పదన్న సత్యాన్ని గుర్తు చేసేందుకు ఈ అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టి నట్లు తెలిపారు. పలు పార్టీలకు చెందిన నాయకులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**నారాయణపేట, నవంబరు 20 ప్రభాతవార్త :** నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం 6:00 గంటల ప్రాంతంలో కోటకొండ శివారులో అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. కావలి నరేష్, కోయిలకొండ మండలానికి చెందిన వ్యక్తి కోయిలకొండ నుండి కోటకొండకు ఇసుకను చట్టవిరుద్ధంగా తరలిస్తుండగా రూరల్ పోలీసులు ఆపి విచారణ జరిపి, ట్రాక్టర్‌తో సహా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం కావలి నరేష్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాముడు తెలిపారు ఈ సందర్భంగా ఎస్సై రాముడు మాట్లాడుతు అక్రమ ఇసుక రవాణాపై నిరంతర కఠిన చర్యలు కొనసాగుతాయని ఇలాంటి చట్ట విరుద్ధ కార్యకలాపాల్లో ప్రజలు పాల్గొనవద్దని విజ్ఞప్తి చేశారు.

## ప్రజాబాటలో విద్యుత్ సమస్యలపై ప్రత్యేక దృష్టి

**విద్యుత్ ఏఈ అప్పలనాయుడు**

**లింగాల, నవంబరు 20 ప్రభాతవార్త:** ప్రజాబాటలో విద్యుత్ సమస్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు విద్యుత్ ఏఈ అప్పలనాయుడు అన్నారు. గురువారం లింగాల మండల పరిధిలోని కొత్తకుంటపల్లి గ్రామంలో ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారంలో మూడు రోజుల పాటు మంగళవారం, గురువారం, శనివారం ప్రజాబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా గ్రామంలోని ట్రాన్స్‌ఫార్మర్ చుట్టుపక్కల పొదలను, చెట్లను, విద్యుత్ స్తంభాలపై పెరుకుపోయిన పొదలను, వైర్ల కింద ఏపుగా పెరిగిన చెట్లును తొలగించారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ కృపయ్య, లైన్ మాన్ స్వామి, గ్రామ పంచాయతీ సిబ్బంది శ్రీనివాసులు, నాగయ్య, గ్రామస్తులు శ్రీనివాసులు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ జన్మదిన వేడుకలు

**ఇటిక్యాల నవంబర్ 20, ప్రభాతవార్త;** ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ జన్మదినం పురస్కరించుకొని గురువారం ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో బీచుపల్లి ఆంజనేయ స్వామి ఆలయం నుండి మూడు కిలోమీటర్ల మేర మోటార్ సైకిల్‌పై యాత్ర నిర్వహించి ఎర్ర వల్లి చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని జన్మదిన సంబరం జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జోగుల రవి, పోతురాజు సోమనాద్రి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రుక్మానందరెడ్డి, మెడికల్ మద్దిలేటి యాదవ్, నర్సిరెడ్డి, వెంకటేష్, అల్లా బకాష్, ఆదాము, నాగరాజు, తిమ్మారెడ్డి,ఉమాపతి నాయుడు, బీచుపల్లి, సిరాజ్, హుస్సేన్, లింగరాజు, ఆయా గ్రామాలకు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా ముసాయిదా విడుదల



ఓటర్‌జాబితాను విడుదల చేస్తున్న దృశ్యం

**వెల్దండ, నవంబర్ 20 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ మోహన్‌లాల్ మండల ఓటర్ జాబితా ముసాయిదాను విడుదల చేసి నోటీసు బోర్డుపై ఉంచారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ నేడు శుక్రవారం ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులకు తెలుపాలని సవరణ చేసి శనివారం రోజు విడుదల చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి లక్ష్మణ్ పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**● ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి**



వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డా. కూచకుళ్ల రాజేష్ రెడ్డి

**బిజినేపల్లి, నవంబరు20 ప్రభాతవార్త:** ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డా. కూచకుల్ల రాజేష్ రెడ్డి కోరారు. మండలంలోని మంగనూర్, లట్టుపల్లి గ్రామాల్లో ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన సన్నరకం వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ పొందవచ్చని సూచించారు. ఆయన వెంట మాజీఎంపీటీసీ చంద్రగౌడ్, కమతం శ్రీనివాస్ రెడ్డి, గోవిందు నాయక్, నరేందర్ గౌడ్, పూల్యానాయక్, వాల్యానాయక్ తదితరులు ఉన్నారు.

## ఆశా కార్యకర్తలకు యూనిఫామ్ చీరల పంపిణీ

**గద్వాల టౌన్ నవంబర్ 20, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఇన్చార్జ్ డి.యం.హెచ్.ఓ. డాక్టర్ సంధ్యా కిరణ్మయి ఆశా కార్యకర్తలకు యూనిఫామ్ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డి.ఎం.హెచ్.ఓ. మాట్లాడుతూ ఆశ వర్కర్లు అందరూ విధులకు సకాలంలో హాజరు కావాలని, వారు పనిచేస్తున్న ప్రాంతాలలో అందరికీ అందుబాటులో వుంటూ సహకరించాలని సూచించారు. అదేవిధంగా డి.పి.హెచ్.ఎన్.ఓ. వరలక్ష్మి మాట్లాడుతూ. జోగులాంబ గద్వాల జిల్లా లో మొత్తం 604 మంది ఆశా కార్యకర్తలకు 1212 చీరలు సరఫరా అయినవని, ఒక్కొక్కరికి రెండు చీరలు చొప్పున పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ ద్వారా, వారి వారి పీహెచ్సీల యందు త్వరలో ఆశల అందరికీ యూనిఫామ్ అందజేస్తారని తెలిపారు. ఆశా కార్యకర్తలు వారి డ్యూటీ నందు యూనిఫామ్ ధరించి అన్ని ఆరోగ్య కార్యక్రమాలలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ప్రసూనారాణి, డిప్యూటీ. డెమో, మధుసూదన్ రెడ్డి, జిల్లా ఎన్సిడి కోఆర్డినేటర్ శ్యాంసుందర్, రామాంజనేయులు డి. డి. ఎం., గద్వాల అర్బన్ హెల్త్ సెంటర్, ఆశా కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బస్సు లేక విద్యార్థుల తీవ్ర ఇబ్బందులు

**● ఆర్టీసీ అధికారులు బస్సు సేవలను పునరుద్ధరించాలని గ్రామస్తుల వినతి**

**ధన్వాడ, నవంబరు20 ప్రభాతవార్త:** ధన్వాడ మండలం మంత్రోనిపల్లి, గున్ముక్ల గ్రామాల మీదుగా మరికలుకు నడిచే ఆర్టీసీ బస్సు సేవలను నిలిపివేయడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో నిరంతరంగా నడుస్తూ విద్యార్థులకు, ఉద్యోగులకు ఆపన్నహస్తంగా ఉన్న బస్సు సేవ అకస్మాత్తుగా రద్దవడంతో ప్రతిరోజూ పాఠశాలలకు కాలినడకనే వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం పూట 3-4 కిలోమీటర్లు నడిచి పాఠశాలకు చేరుకోవడం, సాయంత్రం అదే దూరం తిరిగి నడవడం తమపై భారీ భారమైందని వారు చెబుతున్నారు. చిన్నారులు కాలినడకతో స్కూలు వెళ్లడం వల్ల ఆరోగ్య సమస్యలు, భద్రతా సవాళ్లు, ముఖ్యంగా అమ్మాయిలకు మరింత ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నదని చెబుతుంటే.. మా గ్రామాలకు బస్సు కూడా లేకపోవడం బాధాకరం. కనీసం విద్యార్థుల కోసం అయినా సేవలు పునఃప్రారంభించాలి" అని తల్లిదండ్రులు మండిపడ్డారు. తక్షణమే ఆర్టీసీ అధికారులు స్పందించి, నిలిపివేసిన బస్సు సేవలను పునరుద్ధరించాలని విద్యార్థులు, గ్రామస్తులు డిపో మేనేజర్‌ను కోరుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతినక ముందే చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## రాష్ట్రపతి భవనంలో జరిగిన బాలల దినోత్సవ వేడుకల్లో గండీడ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు



రాష్ట్రపతిని కలిసిన గండీడ్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు

**గండీడ్ నవంబర్ 20, ప్రభాతవార్త:** బాలల దినోత్సవం సందర్భంగా పీఎం జెడ్‌పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల గండేడ్ నుంచి 20 మంది విద్యార్థులు 5 మంది ఉపాధ్యాయులు దేశ రాజధాని న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవనంలో జరిగిన బాలల దినోత్సవం ఉత్సవాల్లో పాల్గొని భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్మును కలిసిఆశీర్వాదం తీసుకోవడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ జనార్ధన్ తెలిపారు. ఈ నెల 12వ తేదీ నుంచి 17వ తేదీ వరకు దేశ రాజధాని లోని ప్రతిష్టాత్మక మరియు చారిత్రక ప్రదేశాలైన రాష్ట్రపతి మ్యూజియం, రాష్ట్రపతి భవనం, ప్రధానమంత్రి సంగ్రహాలై భారతదేశ కొత్త మరియు పాత పార్లమెంటు భవనాలు, ఇండియా గేటు, వార్ మెమోరియల్, గాంధీ మెమోరియల్ ఇందిరా గాంధీ మెమోరియల్, లోటస్ టెంపుల్, కుతుబ్మినార్, జంతర్ మంతర్, బిర్లా మందిరం, స్వామి నారాయణ్, అక్షరధామ్ తదితర ప్రదేశాలను, మరియు పంజాబ్ రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక గురుద్వార్, గోల్డెన్ టెంపుల్, జలియన్వాలాబాగ్ తో పాటు వాఘ బార్డర్‌ను సందర్శించారని, వీటితోపాటుఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ఫతేపూర్ సిక్రీ, ఆగ్రాలోని తాజ్ మహల్, మథురలోని ప్రేమమందిర్, శ్రీకృష్ణజన్మభూమి తదితర ప్రాంతాలను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యా విహారయాత్రకు వెళ్లిన ఉపాధ్యాయులు వి. జనార్ధన్, జె.అనంతరమణాచారి, గంటా శ్రీనివాస్, శ్రీవాణి, పుష్పలత లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. జనార్ధన్ అభినందించారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం

**నారాయణ పేట, నవంబరు20 ప్రభాతవార్త :** నారాయణపేట పట్టణంలోని యాద్గీర్ రోడ్‌లో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం భక్తులు అనసూయ రాములు దంపతుల ఆధ్వర్యం లో అయ్యప్ప స్వాములతో పాటు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా స్వామివారి మూలవిరాట్ విగ్రహానికి అభిషేకం, మహా అలంకరణ, ప్రత్యేక పూజలు




అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా నిర్వహించారు అయ్యప్ప స్వామి వారి దీక్షభక్తికి నిదర్శనమని, స్వాములతో పాటు భక్తులకు అన్నప్రసాదం వితరణ చేయడం పుణ్యసార్ధకమని తెలిపారు. భక్తులు శ్రద్ధాభక్తులతో దేవాలయాన్ని దర్శించుకోవాలని, సేవ కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమంలో గురుస్వాములు ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధి కోసం ఎమ్మెల్యేను కలిసిన యాదవ సంఘం నాయకులు

**పెబ్బేర్, నవంబరు 20 ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణ ఇలవెల్పు చౌడేశ్వరి దేవి ఆలయ నిర్మాణానికి సంబంధించి గురువారం ఉదయం శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యులు ఎమ్మెల్యే మేఘారెడ్డిని తన స్వగృహంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయ సహ కారాలు



ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు. ఈ నెల 30వ తేదీన అమ్మవారిని దర్శించుకుని ఆలయ నిర్మాణానికి సంబంధించిన విషయాలపై గుడి దగ్గర చర్చిద్దామని తెలియజేశారు. అంతేకాకుండా ముందుగా ఒక కమ్యూనిటీ భవనాన్ని నిర్మాణం చేసుకునేందుకు ప్రభుత్వం తరఫున పది లక్షల అందజేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన శ్రీకృష్ణ యాదవ సంఘంఅధ్యక్షుడు భగవంతుయాదవ్, యువజన సంఘంఅధ్యక్షుడు మహేష్ యాదవ్, సభ్యులను ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు శ్రీనివాస్‌గౌడ్, రాములు, బానుప్రకాష్‌రెడ్డి, పురు వెంకటరమణ, శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యులు ఆంజనేయులు, బీసీ వెంకట్, మేకలఎల్లయ్య, గుడిసెబుచ్చన, చింతల్ పెంటయ్య, తొండ ఎల్లయ్య, జుర్రు గోవింద్, వెంకటయ్య, నీలయ్య, పూజారి చంద్రయ్య, మేకల వెంకటస్వామి, గట్టుయాదవ్, బత్తుల రాజశేఖర్, తొండ రామేష్, తొండ పరమేష్, బలరాం, శ్రీకాంత్, శివ, రమేష్ పాల్గొన్నారు.

# ఎన్నికలకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి

**వీసీలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని, పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ

**వనపర్తి, నవంబరు 20 ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ రాణి కుముదిని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ, ఓటర్ జాబితా తయారీపై రాష్ట్ర ఎన్నికల కమీషనర్ రాణికుముదిని జిల్లా కలెక్టర్‌లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ గిరిధర్ రావుల, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్యతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలుత్వరలోనిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడితే, సజావుగా ఎన్నికలుజరిగేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. విడతల వారీగా పంచాయతీ ఎన్నికల నిర్వహించాలనుకుంటే, ఎన్ని ఫేస్‌లు, ఏ ఫేజ్‌లో ఏ మండలాల్లో ఎన్నికలు జరగాలో జిల్లా వారీగా ప్రణాళిక అందించాలని అన్నారు. సెప్టెంబర్ 2న విడుదల చేసిన పంచాయతీ తుది ఓటర్



జాబితా సంబంధించి ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరించి నవంబర్22లోపు పరిష్కరించాలని అన్నారు. నవంబర్ 23న ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించి పోలింగ్ కేంద్రాలు, ఫోటోలతో కూడిన ఓటర్ జాబితా ప్రచురణ పూర్తి కావాలని అన్నారు. ఎన్నికలషెడ్యూల్ విడుదలైన తర్వాత ఎంసిసి నిబంధనలు తప్పనిసరిగా అమలు చేయాలని అన్నారు. ఎంసిసి ఉల్లంఘన పై వచ్చే ప్రతి ఫిర్యాదు పరిష్కారానికి యంత్రాంగం సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఏ ఎస్పి వీరారెడ్డి, డీఎస్పీవెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డిపిఓ తరుణ్ చక్రవర్తి, డిఎల్పిఓ రఘునాథ్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మామిడి తోటల రైతులు సస్యరక్షణలు పాటించాలి

**వీపనగండ్ల నవంబర్20, ప్రభాతవార్త;** మామిడి తోటల రైతులు సస్యరక్షణలో పాటించినప్పుడే పంటల దిగుబడి సక్రమంగా వస్తుందని మదనాపురం హార్టికల్చర్ శాస్త్రవేత్త సురేష్ కుమార్ తెలిపారు. మండల కేంద్రంలో గురువారం నాడు రైతు వేదికలో మామిడి తోట్ల రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా ఆయన హాజరై రైతులకు తగు సస్య రక్షణ సూచనలు చేశాడు. ఈ సందర్భంగా ఆయన పలు విషయాలను రైతులకు తెలియజేస్తూ ప్రస్తుతం మామిడి తోటలో ఎక్కువగా కోలు రావడం జరుగుతుందని అది రావడం వల్ల పూత దశ ప్రస్తుతం రాదు అని పూత దశలు రావడానికి కొన్ని మందులను పిచికారి చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. అంతకన్నా ముందు జూన్, జూలై నెలలో కత్తిరింపులు తోటలకు చేయాలని అదేవిధంగా ఆగస్టు నెలలో రైతులు మామిడి తోటలు ముందస్తుగా కాపు రావాలని కల్తార్ లాంటి మందులను వాడడం జరుగుతుందని ఆయన తెలిపారు. అయితే ఆ మందు వాడడం వల్లే తోట్లకు తేనె మంచు పురుగు ఎక్కువ శాతం చెట్లకు వాడడం వల్లపూత సరిగ్గా రాకుండా మామిడి పిందెలకు దెబ్బతినే



సమావేశంలో మాట్లాడుతున్న సురేష్ కుమార్



సమావేశానికి హాజరైన రైతులు

అవకాశం ఉందని ఆయన తెలియజేశారు. ఈ దశలో క్లోరో ఫిఫ్టీసి పురుగుమందు, క్లోరోసైఫా లాంటి మందులను పిచికారి చేయాలని దానితోపాటు వివిధ రకాలను ఆయన సిఫారసు చేయడం జరిగింది. అంతేగాక ఈ ప్రాంతంలో మామిడి తోటలు ఎక్కువగా ఉండడం వల్ల రైతులు వాటిపై శ్రద్ధ చూయించి తగు చర్యలు తీసుకున్నప్పుడే పంటల దిగుబడి ఆశించినంత రావడం జరుగుతుందని ఆయన తెలిపారు. గత సంవత్సరం కన్నా ఈసారి వర్షాలు ఎక్కువగా రావడం వల్ల భూమి లో తేమ ఏర్పడి కోలు రావడంజరుగుతుందని ఆయన తెలిపారు. ఇందుకుగాను రైతులు ట్రాక్టర్ పిల్లర్ తో దిక్కులు చదును చేసుకోవాలని ఆయన సూచించారు. ఆయనతో పాటు ఇఫ్కో సేల్స్ ఆఫీసర్‌రాజు ఈ సమావేశానికి హాజరయ్యారు ఆయన మాట్లాడుతూ ఇఫ్కో కంపెనీ ఉత్పత్తులు అయినటువంటి నానో యూరియా నానో డిఏపి లాంటి లిక్విడ్ మందులను స్ప్రే చేసుకోవాలని అప్పుడే వాతావరణం కలుషితం కాకుండా పంట దిగుబడి ఎక్కువ వచ్చే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖజిల్లా అధికారి సురేష్, కృష్ణ, రవి తదితర అధికారులతో పాటు రైతులు హాజరయ్యారు.

# ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతులపై దృష్టి పెట్టాలి

**జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి

**ఇటిక్యాల నవంబర్20, ప్రభాతవార్త;** ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం ఇంటర్నెట్ సౌకర్యం కల్పించి డిజిటల్ తరగతులను ఏర్పాటు చేస్తుందని మొత్తం పాఠశాలలో కూడా డిజిటల్ తరగతుల కొరకు ఇంటర్నెట్ సౌకర్యం కంప్యూటర్లను నెలకొల్పుతోందని అలాగే మార్చిలో జరగబోయే పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మంచి ఫలితాలు రావాలని ఆ దిశగా ఉపాధ్యాయులు బోధన చేయాలని జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం ఉమ్మడి మండలంలోని ఎర్రవల్లి. మరియు ఇటిక్యాల మండలాల ప్రధానోపాధ్యాయులతో కొండేరు ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. సమావేశంలో క్యాంపియన్ 5.0 కార్యక్రమంపై సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి విజయలక్ష్మి, జిల్లా కోఆర్డినేటర్లు శాంతిరాజ్ హంపయ్య. రాజేంద్ర.తిని, మహమ్మద్ అజాం హాజరై వివిధ అజెండా అంశాలపై విస్తృతంగా సమీక్ష చేపట్టారు. సమావేశంలో చర్చించిన ప్రధాన అంశాలు: పాఠశాలల పరిశుభ్రత, ప్రమాదకర భవనాల కూల్చివేత, పెయింటింగ్ పనుల పురోగతి. మండల పరిధిలోని పాఠశాలల సివిల్ పనుల ప్రస్తుత స్థితి నివేదిక. పాఠశాలలలో ఇంటర్నెట్ సమస్యలు, టెక్నికల్ ఇష్యూలు మరియు పరిష్కార సూచనలు. డేటా ఎంట్రీ, లోపాలు, సరిచేసే చర్యలుమరియు పూర్తి చేసే గడువు. ఫీల్డ్ స్థాయిలో డిజిటల్ లెర్నింగ్ అమలు పురోగతి మరియు విద్యార్థుల వినియోగంపై సమీక్ష. కొనసాగింది. అంతేకాక ఎఫ్ఎల్ఎన్.ఏ.ఎక్స్ ఎల్. ల్యాబ్‌ల ఫంక్షనాలిటీ, వనరులు, వినియోగం మరియు మెరుగుదల అవసరాలు లైబ్రరీ రూమ్‌లులైబ్రరీలఅందుబాటు, వనరులస్థితి మరియు అవసరమైన అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ కార్య క్రమంలో ఎర్రవల్లి మండల విద్యాశాఖ అధికారి అమీర్ పాష. ఇటిక్యాల మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు. 2 మండలాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన బండారాలు

**పాఠకులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు**

**గద్వాల టౌన్ నవంబర్20, ప్రభాతవార్త:** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలుగా పేరు పొందాయని, పాఠకులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల చివరి రోజు గురువారం గద్వాలలోని కేంద్ర గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరై సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాల వేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజులపాటు వివిధ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగులకు అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలు కూడా గ్రంథాలయాలకు తరచూ వస్తూ తమకు అవసరమైన పుస్తకాలను చదివి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం నవంబర్ 14 నుండి 20 వరకు జరిగిన



విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న చైర్మన్ నీలి శ్రీనివాసులు

టువంటి వివిధ పోటీల్లో గెలుపొందిన ఆయాపాఠశాలల, కళాశాలల విద్యార్థిని, విద్యార్థులకు చిత్రలేఖనం వ్యాసరచన, క్విజ్, రంగోలి పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి రామాంజనేయులు, గోవర్ధన్, శ్రీధర్, వెంకటేష్, పాఠకులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాయిలను వేధిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు

**ధన్వాడ, నవంబరు20 ప్రభాతవార్త:** ధన్వాడ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర హై స్కూల్లో షి టీమ్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, బాల్యవివాహాలు, అపరిచిత వ్యక్తుల నుండి అప్రమత్తంగా ఉండాలని, సెల్ఫోన్ అధిక వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, రోడ్డు భద్రతా నియమాలు, సైబర్ క్రైమ్‌పైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా షీ టీమ్ పోలీసులు బాలరాజు, కవితలు మాట్లాడుతూ అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మాట్లాడిన లేదా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేసిన అమ్మాయిలతో ఫోటోలు దిగి మోసం చేసిన లేదా ఎప్పుడో దిగిన ఫోటోలను మార్ఫింగ్ చేసి వేరే వ్యక్తులకు షేర్ చేస్తానని బెదిరించిన బ్లాక్ మెయిల్ చేసిన ఇబ్బందులకుగురి చేసిన వారి వెంటపడిన, వేదించి సతాయించిన వెంటనే షి టీం నెంబర్ 8712670398 కాల్ చేయాలని మీ పేరు డీటెయిల్స్ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అలాంటి పనులు చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ఆకతాయిలు ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే జిల్లా షీటీంకి ఫిర్యాదు చేయాలని కోరారు. సైబర్




అవగాహన కల్పిస్తున్న షీ టీం సభ్యులు

మోసాలకు గురై బాధితులు డబ్బు రూపకంగా నష్టపోయిన యెడల వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కాల్ చేయాలని మరియు ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు అధికమయ్యాయని ప్రజలు జాగ్రత్తగా ఉంటూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి ఇరుగుపొరుగు వారికి సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు కూచుకుళ్ళ ఫౌండేషన్ చేయూత

**బిజినేపల్లి, నవంబరు 20 ప్రభాతవార్త:** కారుకొండ ప్రాథమిక పాఠశాలకు కూచుకుళ్ళ ఫౌండేషన్ డైరెక్టర్ డా. సరిత గ్రీన్ బోర్డులు, నోట్ పుస్తకాలు అందించారు. డైరెక్టర్ డా. సరిత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతా విద్యార్థులు బాగా చదివి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. పేద విద్యార్థులకు చేయూత అందించడంలో తమ ఫౌండేషన్ ముందుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల బీసీసెల్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఉన్నారు. కూచుకుళ్ళ ఫౌండేషన్ వారికిపాఠశాల ప్రధానోపాధ్యాయులురామకృష్ణ, ఉపాధ్యాయులుభాగ్యలక్ష్మి, ఇంద్రాణి, లావణ్య, చిన్నమ్మ, విద్యార్థిని, విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.




గ్రీన్ బోర్డులు అందజేస్తున్న డైరెక్టర్ డా. సరిత

## బాలల దినోత్సవంలో లిజనింగ్ టు చిల్డ్రన్ కార్యక్రమం



విద్యార్థులకు లిజనింగ్ టు చిల్డ్రన్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**నవాబుపేట, నవంబరు 20 ప్రభాతవార్త:** బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నవాబ్‌పేట్‌లో మండల అధికారుల సమక్షంలో లిజనింగ్‌టు చిల్డ్రన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో 12నుండి 15సంవత్సరాల బాలబాలికలు, 16 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల బాలబాలికలు మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలలు జూనియర్ కాలేజీలు కస్తూర్బా కాలేజీ, పాఠశాల మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలోని విద్యార్థులను గ్రూపులు వారిగా నిర్ణయించి విద్యార్థుల జీవన విధాన అనుభవాలు సురక్షిత ప్రాంతాలు అనుసరిచిత ప్రాంతాలు ఆ యొక్క స్వేచ్ఛమైన వాతావరణంలో వాళ్ళ స్వేచ్ఛను ప్రకటన చేసే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలఅధికారులు ఎంఈఓ నాగ్యనాయక్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో జయరాం నాయక్, ఎస్సై విక్రం, ఐసిడిఎస్ అధికారులు పారిజాత, ఉన్నతాధికారులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## శబరిమలై యాత్రకు ప్రత్యేక బస్సు సౌకర్యం

**◆ నాగర్‌కర్నూల్ డిపో డిఎం యాదయ్య**



బ్రోచర్లను విడుదల చేస్తున్న అయ్యప్ప స్వాములు, సిబ్బంది

**బిజినేపల్లి, నవంబరు20 ప్రభాతవార్త:** శబరిమల యాత్రకు నాగర్‌కర్నూల్ డిపో నుండి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ యాదయ్య తెలిపారు. మండల కేంద్రంలోని అయ్యప్పదేవాలయానికి డిపోమేనేజర్ యాదయ్య అయ్యప్ప స్వాములతో, భక్తులతో మాట్లాడారు. అయ్యప్ప భక్తులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్టీసీలో అనుభ వజ్ఞులైన డ్రైవర్లుఉన్నారని, ఆర్టీసీవాళ్లకు కేరళటాక్స్ మినహాయింపు ఉంటుందని, ఆర్టీసీ బుక్ చేసిన గురు స్వాములకు ఉచితంగా సీటు ఉంటుందని తెలిపారు. ఇంకా ఎన్నో రాయితీలు ఉన్నా యని తెలియజేశారు. అయ్యప్ప స్వాములు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిజినేపల్లి అయ్యప్ప స్వాములను కోరారు. డిపో మేనేజర్ యాదయ్య వెంట, నారాయణ, ఏసిరెడ్డి, సురేష్‌లు ఉన్నారు.

## శ్రీఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**ధన్వాడ, నవంబరు20 ప్రభాతవార్త:** పవిత్ర కార్తీక మాస అమావాస్య సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం ధన్వాడ పట్టణంలో భక్తి శోభ చిమ్మింది. బుర్జుగడ్డలో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో భక్తులు తెల్లవారుజాము నుంచే తరలి వచ్చి స్వామి వారికి తమలపాకుల పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రీ అనంత కరిష్ణాయ నమః.. శ్రీహనుమంతే నమః" వంటి నామస్మరణలతో ఆలయ ప్రాంగణం ప్రతిధ్వనించింది. భక్తులందరూ భజనలతో స్వామివారి సన్నిధిని మరింత పవిత్రతతో నింపగా, ప్రత్యేక పూజల అనంతరంఅలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడం ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఇదే విధంగా ధన్వాడ నాయీ బ్రాహ్మణ కాలనీలో కూడా ఆంజనేయ స్వామి వారి పట్ల భక్తులు భక్తిశ్రద్ధలతోప్రత్యేక పూజలు చేసి, దీపారాధన నిర్వహించారు. కార్తీక మాసంలో హనుమంతుని ఆరాధన చెడు నివారించి శుభఫలితాలను ప్రసాదిస్తుందన్న నమ్మకంతో భక్తులు విస్తృతంగా పాల్గొనడం విశేషం.

## కాంగ్రెస్, బీజేపీలు కలిసి కేటీఆర్‌పై కుట్ర

**గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంఛార్జ్ బాసుహనుమంతు నాయుడు**

**గద్వాల టౌన్ నవంబర్ 20, ప్రభాతవార్త:** ప్రజల తరఫున ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించేందుకు కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కుట్రలు చేస్తున్నాయని గద్వాల నియోజకవర్గ బిఆర్‌యస్ ఇంచార్జీ బాసు హనుమంతు నాయుడు ధ్వజమెత్తారు. కేటీఆర్ పై ఏసీబీ విచారణకు గవర్నర్ అనుమతి ఇవ్వడంపై స్పందిస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఫార్ములా ఈ రేసు అంశంలో రేవంత్ రెడ్డి సర్కారు మరోసారి డ్రామాలు మొదలుపెట్టారన్నారు. ఇప్పటికే రెండు మూడు సార్లు కేటీఆర్‌ను ఏసీబీ విచారించిందనీ, ఇప్పుడు కొత్తగా మరోసారి విచారణకు గవర్నర్ అనుమతి ఇవ్వడం ఏంటీ.? అని నిలదీశారు. ఇదంతా కేవలం మీడియాలో ప్రచారం కోసం, డైవర్షన్ డ్రామా మాత్రమేనని అన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని పెంచిన కేటీఆర్ పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా రేవంత్‌రెడ్డి పెట్టుకున్నాడని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలుకలిసి కేటీఆర్‌పై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా మరోసారి ప్రజల దృష్టిని మళ్లించే యత్నం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఫార్ములా ఈ రేసుతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన కేటీఆర్‌పై బురద జల్లేందుకు చేస్తున్న కుటిల ప్రయోగం స్పష్టంగా కనిపిస్తుందనీ, ఈ అక్రమ కేసులకు బీఆర్ఎస్ భయపడదు అని, న్యాయపరంగా, చట్టపరంగా ఎదుర్కొంటాం అని పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

### ..మరో యువకుడికి తీవ్ర గాయాలు

**చిన్నచింతకుంట, నవంబరు 20 ప్రభాతవార్త:** మండలంలోని గూడూరు సమీపంలో ఆత్మకూరు కౌకుంట్ల వెళ్లే ప్రధాన రహదారి పై కారు, బైకు ఢీకొట్టుకోవడంతో యువకుడు మృతి, మరో యువకుడికి తీవ్ర గాయాలైన ఘటన గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. ఎస్సై కృష్ణ ఓబుల్‌రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం మహబూబ్‌నగర్ వైపు నుంచి కురుమూర్తి జాతరకు టీఎస్ 07 హెచ్ సి 9859 బైకుపై వనపర్తి జిల్లా పెద్ద మందడి మండలం గట్ల ఖానాపూర్‌కు చెందిన బోయ నితీష్, నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం గోటూరుకు చెందిన జోగు నందు ఇరువురు స్నేహితులు కలిసి వస్తుండగా ముందున్న ఆటోను తప్పించబోయి కురుమూర్తి జాతర నుంచి వస్తున్న టీఎస్ 03 ఈయు 8148 నంబరు గల కారును అతివేగంగా బైకు ఢీ కొట్టడంతో బైక్‌పై వెనకాల కూర్చున్న జోగు నందు(23) ఎగిరి వెనకాల వస్తున్న ట్రాక్టర్ ట్రాలీ డోర్‌కు తల తగలడంతో రక్త గాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్ నడుపుతున్న నితీష్ కు తీవ్ర రక్త గాయాలు కాగా మండల కేంద్రంలోని ప్రభుత్వ దవఖానాకు తరలించి ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కై 108 అంబులెన్స్ లో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి పంపడం జరిగిందన్నారు. మృతి చెందిన యువకుడుని వనపర్తి జిల్లా ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ రోడ్డు ప్రమాదంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఫిర్యాదు వచ్చిన వెంటనే కేసు నమోదు చేయనున్నట్లు ఎస్సై తెలిపారు.



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుడు


## మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య

**నవాబుపేట, నవంబరు 20 ప్రభాతవార్త:** తన కూతురు వేరే కులస్తుడిని ప్రేమించిందని ప్రేమించిన అబ్బాయినే పెళ్లి చేసుకుంటానని అన్నందుకు పదిమందికి తెలిస్తే పరువు పోతుందని సమాజంలో సమానత్వపు అవగాహన లేక కుల అహంకారం అడ్డొచ్చి తండ్రి మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని హనుమసానిపల్లిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని హనుమసానిపల్లి గ్రామానికి చెందిన గొల్ల నందిని కొండాపూర్ గ్రామానికి చెందిన వడ్డే చందుతో నవాబుపేటలో కనిపించగా నందిని తల్లిదండ్రులు నందిని ఇంటికి తీసుకెళ్ళి నిలదీయగా చెందును ప్రేమించానని పెళ్లి చేసుకుంటే అతడినే చేసుకుంటానని చెప్పడంతో మనస్థాపానికి గురైన నందిని తండ్రి ముష్టి గొల్ల ఎల్లయ్య బుధవారం రాత్రి 8గంటలకు భార్య అరుణకు బయటికి వెళ్లి వస్తానని చెప్పి తిరిగి ఇంటికి రాలేదు. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు నిన్న గురువారం ఉదయం ఎల్లయ్య తల్లి వారి కులస్తుడు గోవు యాదయ్య వారి సొంత పొలం దగ్గర చూడగా చెట్టుకు ఉరేసుకొని ఉండటం చూసి భార్యకు సమాచారం ఇచ్చారు. భార్య ముష్టిగొల్ల అరుణ ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఏదేమైనా సమాజంలో సమానత్వపు ఆలోచనలులేకపోవడంతో కుల మతాలతో అవగాహన లేక ఆత్మహత్యలు,హత్యలు చేసుకోవడం సరికాదని ప్రజలు అనుకుంటున్నారు.



ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి

## పత్తి కుప్పకు నిప్పంటించిన దుండగులు



కాలి బూడిదైన పత్తి



కాలిపోవడానికి ముందు పొలంలో నిల్వ ఉంచిన పత్తి

**ఊట్కూర్, నవంబరు 20 ప్రభాతవార్త:** ఊట్కూర్ మండల కేంద్రానికి చెందిన డ్రైవర్ మల్లప్ప తండ్రి లొడ్డ చంద్రప్ప కౌలుకు తీసుకున్న పొలంలో నిల్వ ఉంచిన పత్తి కుప్పకు గుర్తు తెలియని వ్యక్తులు మధ్యాహ్న సమయంలో నిప్పంటించి పరారయ్యారు. అదే సమయంలో పత్తి ఏరుతున్న కూలీలు మంటలను గమనించడంతో వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఆర్పేందుకు ప్రయత్నించారు.అయితే మంటలు వేగంగా వ్యాపించడంతో అదుపు చేయలేకపోయారు. దీంతో వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారమిచ్చారు. సమాచారంఅందుకున్న ఫైర్ సిబ్బంది సమయానికి అక్కడికి చేరుకునిమంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు. ఈ అగ్ని ప్రమాదంలో మొత్తం 40 నుంచి 50 కింటాళ్ళు ఉన్న పత్తిలో దాదాపు 25 నుంచి 30 కింటాళ్ళు కాలి బూడిదయ్యాయని రైతు తెలిపాడు.ఈ ఘటనపై రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరాడు.

## ఊట్కూర్ వాసులకు కుక్కల భయం

### ● ఒకే రోజు నలుగురిపై వీధి కుక్కల దాడి

**ఊట్కూర్, నవంబరు 20 ప్రభాతవార్త :** ఊట్కూరు మండల కేంద్రంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరిగిపోతూ ప్రజల్లోభయం అలుముకుంటోంది. గురువారం ఒకేరోజు పట్టణంలోని మూడు కీలక వీధుల్లో వరుసగా జరిగిన దాడుల్లో నలుగురు వ్యక్తులు గాయపడటం స్థానికులను తీవ్ర ఆందోళనకు గురిచేసింది.హుస్నాబాద్ వీధిలో బాలుడు ఎండీ హర్షాన్, ఎండీ రఫీ, పాతపేట వీధిలో స్వాతి, ఎల్బీనగర్ వీధిలో జైనబి కుక్కల దాడికి గురయ్యారు. గాయపడిన వారిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందించారు. ఒకే రోజులో ఇన్ని సంఘటనలు జరగడం స్థానిక పాలన వ్యవస్థ నిర్లక్ష్యాన్ని బట్టబయలుచేస్తోందని ప్రజలు మండిపడుతున్నారు. ప్రజల వాదన ప్రకారం, వీధి కుక్కల సమస్య నెలలుగా తీవ్రంగా ఉన్నప్పటికీ, పంచాయతీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇవి వరుసగా జరుగుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



చిన్నారులను గాయపరిచిన వీధి కుక్కలు

**ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోరు:** ఎవరి ప్రాణాలైనా పోతేనే గాని అధికారులు స్పందించరా అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు సమస్యపై వెంటనే స్పందించి కుక్కల నియంత్రణ చర్యలు చేపట్టాలని కాలనీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**కుక్క కాటు ఘటనలపై వైద్యాధికారి డా. రమావత్ సంతోషి సూచనలు:** కుక్క కాటు ఘటనలపై వైద్యా ధికారి డా. రమావత్ సంతోషి సూచనలు కుక్క కాటు ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తప్పనిసరిగా పాటించాల్సిన సూచనలు వైద్యాధికారి డా.రమావత్ సంతోషి తెలియజేశారు .కుక్క కాటుకు గురైన వెంటనే గాయాన్ని 10–15 నిమిషాలు శుభ్రమైన నీటితో కడగాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ గాయంమీద పసుపు, నూనె, పేస్టులు రాయొద్దు. తక్షణమే వైద్యశాలకు చేరుకుని యాంటిరెబిస్ వ్యాక్సిన్ తీసుకోవాలి. కుక్క గురించి సమాచారం ఉంటే వైద్య సిబ్బందికి తెలపాలి. ఆలస్యం చేయడం ప్రమాదకరమని,తక్షణ చికిత్సే ప్రాణరక్షకమని ఆమె స్పష్టం చేశారు.

## గ్రంథాలయలే సమాజ అభివృద్ధికి పునాదులు

### బిఆర్ఎస్ వి కో ఆర్డినేటర్ కరువ పల్లయ్య

**గద్వాల టౌన్ నవంబర్20, ప్రభాతవార్త:** గ్రంథాలయాలు విజ్ఞాన బండారాలని, సమాజ అభివృద్ధికి పునాదులనీ బిఆర్ఎస్ వి జిల్లా కో ఆర్డినేటర్ కరువ పల్లయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాల ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాలు సమాజ అభ్యాసన , సృజనాత్మకతకు కేంద్రాలనీ,పుస్తకాలు మనిషి శక్తిని, స్వేచ్ఛను పెంచే ఆయుధాలన్నారు. ఇంకా ఈ దేశంలో గ్రంథాలయాల పునరుద్ధరణ జరగాలనీ,ప్రజా గ్రంథాలయాల పునరుద్ధరణ కేవలం విద్యాపరమైన అవసరం మాత్రమే కాదనీ, సమాన అవకాశాలపై ఆధారపడిన ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి అత్యవసరం అని అన్నారు. తక్షణమే గద్వాల జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్నటువంటి భవనాన్ని పూర్తిచేసి పాఠకులకుఅందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ప్రస్తుతం గద్వాల జిల్లా గ్రంథాలయంలో మౌలిక సదుపాయాల కొరత తీరలేదనీ, తక్షణమే ఇక్కడ ఉన్నటువంటి బాత్రూం టాయిలెట్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ని వారు కోరారు.ఈ కార్యక్రమం లో పాఠకులు మహాదేవ్, మార్క్, మహేష్, రంగస్వామి, నటరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి కార్మికుల జీతాలలో కోతలు!

- కార్మికులకు న్యాయం చేయకపోతే సమ్మె తప్పదు
- తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్
- కార్మికులను అక్రమ తొలగింపులపై నిరసన
- ఆర్ఎంవో డాక్టర్ యం.డి. జావేద్‌కి వినతి

**వనపర్తి, నవంబరు 20 ప్రభాతవార్త:** వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ, సూపర్‌వైజర్ కార్మికుల అక్టోబర్ నెల జీతం కార్మికుల హాజరు శాతం ప్రకారం ప్రకారంకాకుండా కొత్తగా నియమించిన విజయేంద్ర ఏజెన్సీ ఇష్టారీతిన భారీ మొత్తంలో జీతం కోతలు పెడుతూ కార్మికులకు తమ కష్టార్జితం పూర్తిస్థాయిలో అందకుండా అవకతవకలకు పాల్పడ్డారని మండిపడ్డారు. గురువారం జీతాలలో కోతలు, కార్మికులను అక్రమ తొలగింపుపై జనరల్ ఆస్పత్రి కార్మికులు నిరసన తెలిపి ఆసుపత్రి ఆర్ఎంవో డా. ఎం.డి. జావేద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి. సురేష్ మాట్లాడుతూ ఏ ఏజెన్సీ వచ్చిన కార్మికుల కష్టార్జితం దోచుకుంటున్నారే తప్ప కార్మికులకు చట్టబద్ధ జీవో 60 ప్రకారం వేతనాలు అందించడం లేదని ఆస్పత్రి శానిటరీ, భద్రత, పేషెంట్ సంరక్షణ నిర్వహణ కోసం కొత్తగా విజయేంద్ర ఏజెన్సీని నియమించారని అన్నారు. గతనెల జీతం ఎలాంటి ప్రమాణికం చూడకుండా చెల్లించారని దీని ఫలితంగా కార్మికుల హాజరు శాతానికి వచ్చిన జీతానికి భారీ వ్యత్యాసం ఉన్నదని అన్నారు. ఇప్పటికీ దాదాపు 25 మందికిపైగా ఒక్క రూపాయి కూడా వేతనం చెల్లించలేదని వాపోయారు. కార్మికులు జీతం వచ్చిందని సంబరపడాలో తక్కువ జీతం వచ్చిందని బాధపడాలో తెలియని దుస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.




జిల్లా ఆసుపత్రి ఎదుట నిరసన తెలుపుతున్న కార్మికులు

అనేక ఏళ్ళుగా పని చేస్తున్న కార్మికులను ఎలాంటి తప్పిదాలు లేకపోయినా అక్రమంగా తొలగిస్తూ కార్మికులను వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. కనుక తక్షణమే కార్మికుల జీవితంలో కోతలు పెట్టిన డబ్బులు ఏరియర్స్‌తో చెల్లించాలని, జీతం అందని కార్మికులకు తక్షణమే చెల్లించాలని, అక్రమంగా తొలగించిన కార్మికులను బేషరత్తుగా విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో నిరవధిక మెరుపు సమ్మెకు తప్పదని తెలుపుటకు చింతిస్తున్నామని అన్నారు.అధికారులు వెంటనే స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాములు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జి.రమేష్, ఆస్పత్రి ఎదుట యూనియన్ బ్రాంచ్ నేతలు, కార్మికులుగంధం శీను, నరసింహ, రాజేష్, దర్గా స్వామి, నరేందర్,కుమార్, అనిల్, వెంకటయ్య,శివ, శ్రీకాంత్, రవి,కిషోర్, ప్రవీణ్, చంద్రశేఖర్, కళావతి, ఇందిరా,భాగ్య, గోవిందమ్మ, పార్వతమ్మ, అనిత, శివమ్మ, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## బాల్య దశలో జరిగిన మధుర స్మృతులు మరపులేనివి

**గద్వాల టౌన్ నవంబర్ 20, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరి జీవితంలో బాల్య దశ మరపురాని మధురస్మృతులతో సంతోషాన్ని కలిగిస్తుందని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల , వయోవృద్ధుల సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో వారం పాటు నిర్వహించిన బాలల హక్కుల వారోత్సవాలు ముగింపు వేడుకలు గురువారం గద్వాల ఐడిఓసి సమావేశపు మందిరంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ చదువుకోవడం బాలల హక్కు అని, బడి మానేసిన పిల్లలందరినీ పాఠశాలలో చదువుకునేలా విద్యార్థులు బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రపంచంలో నేడు చాలా చోట్ల కొంతమంది చిన్న పిల్లలు రకరకాల వేధింపులకు గురవుతున్నారని, బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత



సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా నాట్యం చేస్తున్న చిన్నారులు



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ నర్సింగ రావు

ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న మొదట తమతల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. చిన్నపిల్లల నుంచి మనం నేర్చుకోవాల్సింది చాలా ఉందని, ఎలాంటి కల్మషం లేకుండా నిస్వార్థంగా జీవించే వాళ్ళు ఎప్పటికీ సంతోషంగా ఉంటారన్నారు. ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సునంద, జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నుషిత, డిఎంహెచ్వో సంధ్య కిరణ్మయి, జిల్లా ప్రొబిషన్ అధికారి పరుశురాం, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ సహదేవుడు, సభ్యురాలు శైలజ, జువైనల్ జస్టిస్ బోర్డ్ సభ్యురాలు గ్రేసీ, డిసిపిఓ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పాం సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం

**నవాబుపేట, నవంబరు 20, ప్రభాతవార్త:** మండల కేద్రంలోని రైతు వేదికలో ఉద్యానశాఖ, ప్రాథమిక సహకార సంఘం ప్రి యూనిక్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ పంట సాగు పై గురువారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఉద్యాన శాఖ జిల్లా అధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ పంటసాగులో పాటించవలసిన నీటి యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం మరియు మూడు సంవత్సరాలు దాటినా కాపుకి వదిలిన ఆయిల్‌పామ్ తోటలలో తీసుకో వాల్సిన జాగ్రత్తలు క్రొత్తగా వేయదలచిన రైతులకు ప్రభుత్వం అందించే రాయితీ గురించి వివరించారు. ఆయిల్‌పామ్ పంటకు ప్రభుత్వం డ్రిప్, మొక్కలకు, నాలుగు సంవత్సరాల వరకు అందిస్తున్న సహకారాన్ని, ఆయిల్ పామ్ వల్ల కలిగే లాభలను దృష్టిలో ఉంచుకొని ఆసక్తి ఉన్న రైతులు ఆయిల్‌పామ్ పంట వేసుకోవాల్సిందిగా సూచించారు.కార్యక్రమంలో ఛైర్మెన్ నర్సింహులు, ఉద్యాన శాఖ



రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

జిల్లా అధికారి వేణుగోపాల్, జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ కృష్ణ, ఉద్యాన అధికారి బి.మహేందర్, వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ లావణ్య, ప్రీ యూనిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఏరియా మేనేజర్ బాలరాజు, మండల వ్యవసాయశాఖ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు రుణమాఫీ, సబ్సిడీ రుణాలు అందడం లేదు

### ● మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డికి చేనేత కార్మికుల వినతి

**గద్వాల టౌన్ / ఇటిక్యాల నవంబర్ 20, ప్రభాతవార్త;** కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికులకు హామీ కల్పించిన. రుణమాఫీ. సబ్సిడీ రుణాలు. అమలు కావడం లేదని అలాగే బడ్జెట్లో చేనేత కార్మికులకు నిధులు కేటాయించడం లేదని గురువారం హైదరాబాదులో మాజీ మంత్రి కేటీఆర్.ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డిలకు రాజోలు చేనేత కార్మికులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండే ళ్లు పూర్తి అవుతున్న. చేనేత రంగాన్ని పట్టించుకోవడంలేదని నిధులు కేటాయించకపోవడంతో చేనేత రంగం అంతరించిపోయే అవకాశాలు ఉన్నాయని వినతి పత్రంలో వివరించారు. అందుకు వచ్చే అసెంబ్లీ సమావేశాలలో చేనేతరంగానికి జరుగుతున్న అన్యాయంపై చర్చకు తీసుకురావాలని రాజోలి చేనేత కార్మికులు మాజీ మంత్రి కేటీఆర్ ను ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డిలను కోరారు. బిఆర్ఎస్



కేటీఆర్, చల్లా వెంకటరామిరెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న చేనేత కార్మికులు

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్‌ను ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి ద్వారా కేసీఆర్‌ను కలవడం.అలాగే మాజీ మంత్రి కేటీఆర్‌ను కల్పించి నందుకు కృషిచేసినచేనేత కార్మికులు ఈ సందర్భంగా ప్రత్యేకత కృతజ్ఞతలు తెలిపారు.

## ర్యాగింగ్ పాల్పడితే చర్యలు

### - పీయూ వసతి గృహాలను తనిఖీ చేసిన రిజిస్ట్రార్

**మహబూబ్‌నగర్ నవంబర్ 20,ప్రభాతవార్తః** పాలమూరు విశ్వవిద్యాలయం పి.జి బాలుర, బాలికల వసతి గృహాలను రిజిస్ట్రార్ పి రమేష్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పి రమేష్ బాబు విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు క్రమశిక్షణతో హాస్టల్లో ఉండాలని మెస్ కి సంబంధించి ఏమైనా సమస్య ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.సీనియర్ విద్యార్థులు ఏమైనా ర్యాగింగ్ కు పాల్పడితే చట్ట ప్రకారం శిక్షించబడతారని తెలిపారు. జూనియర్ విద్యార్థులను మీయొక్క సొంత కుటుంబ సభ్యులలాగా చూసు కోవాలని అలా కలిసిమెలిసి ఉన్నప్పుడే మీ యొక్క గోల్స్‌వైపు ప్రయాణించబడతారని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలమూరు విశ్వవిద్యాలయం చీఫ్ వార్డెన్ మన్నెమోని కృష్ణయ్య పాల్గొన్నారు



వసతి గృహంలో తనిఖీ చేస్తున్న రిజిస్ట్రార్

## దర్యాప్తుల నాణ్యతను మరింత మెరుగుపరచాలి

### ఆన్లైన్ క్రైమ్ రివ్యూ మీటింగ్‌లో రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి

**గద్వాల టౌన్ నవంబర్ 20, ప్రభాతవార్త:** 2025 సంవత్సరం జనవరి నుండి సెప్టెంబర్ వరకు క్రైమ్ రివ్యూ మీటింగ్ రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఆన్‌లైన్ ద్వారా రివ్యూ మీటింగ్ నిర్వహించబడింది.ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా నేర పరిస్థితులు, కేసుల విచారణ పురోగతి, శాంతి భద్రతా చర్యలు, మహిళాశిశు భద్రత,సైబర్ నేరాల నియంత్రణ వంటి ముఖ్య అంశాలపై సమగ్ర సమీక్ష చేపట్టారు. ఈ క్రైమ్ రివ్యూ మీటింగ్‌లో జోగులాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు హాజరై జిల్లా నేర గణాంకాలు, పెండింగ్ కేసులు, దర్యాప్తుల పురోగతి, నేర నియంత్రణ కోసం చేపడుతున్న చర్యల వివరాలను సమర్పించారు.రాష్ట్ర డీజీపీ జిల్లాల వారీగా పనితీరును పరిశీలించి, దర్యాప్తుల నాణ్యతను మరింత మెరుగుపరచాలని, ప్రజలకు వేగవంతమైన న్యాయంఅందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీమాట్లాడుతూ...ప్రజల భద్రతే ప్రాధాన్యంగా ఎన్ హెచ్ 44ను అనుకోని ఉన్న గ్రామలలో విలేజ్ రోడ్డు సేఫ్టీ కమిటీలను ఏర్పాటుతో పాటు గ్రామాల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.



## ఇబ్బందులు కల్పించకుండా పంటను కొనుగోలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి మిగతా రాష్ట్రాల్లో మిల్లర్లు వంద శాతం బ్యాంకు గ్యారంటీ ఇస్తున్నారని, ఇక్కడ కేవలం 10 శాతం బ్యాంకు గ్యారంటీ ఇవ్వడానికి ఇబ్బందులు ఏమున్నాయని మిల్లర్లను ప్రశ్నించారు.వెంటనే మిల్లర్లుఅందరూ బ్యాంక్ గ్యారంటీ ఇచ్చి ధాన్యం దించుకోవాలి, ఇతర జిల్లాకు ధాన్యం వెళ్లకుండా చూడాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలో కొనుగోలు చేసిన దొడ్డు వడ్లు వారం రోజుల నుంచి కొనుగోలు కేంద్రం నుండి తరలించడం లేదని రైతులు తన దృష్టికి తెచ్చారని, కొనుగోలు చేసిన దొడ్డు వడ్లు యుద్ధప్రాతిపదికన మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తేమ కొలిచే యంత్రాలలో వ్యత్యాసాలు ఉన్నాయని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, మిల్లర్లు మంత్రి దృష్టికి తీసుకురాగా అవసరమైతే ఒకే రకమైన తేమ కొలిచే యంత్రాలు కొనికొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు, మిల్లర్లకు అందజేసి వారి నుండి డబ్బులు వసూలు చేసుకోవాలని కలెక్టర్ ను సూచించారు. ఇందిరమ్మ చీరలను 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి పేద మహిళకు అందించాలి. ఇందిరా గాంధీ జన్మదినం సందర్భంగా ప్రజా ప్రభుత్వం18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి పేద మహిళకు ఒక ఇందిరమ్మ చీరను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, మండలాల వారిగా షెడ్యూలు చేసుకొని ప్రజా ప్రతినిధులను భాగస్వాములు చేస్తూ చీరల పంపిణీ కార్యక్రమం సజావుగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్య నాయక్, వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ బి. శ్రీనివాస్‌గౌడ్, పెబ్బేరు మార్కెట్ కమిటి చైర్మన్ ప్రమోదిని, గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, జిల్లా అధికారులు,రైస్ మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, ఎపీఎంలు, ఎఈఓలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

(మొదటి పేజీ తరువాయి)

యజమానితప్పనిసరిగాభద్రతా నిబంధనలుపాటించాలి. ఆటోలు లేదా ఇతర వాహనాల్లో సామర్థ్యానికి మించి పిల్లలను ఎక్కించడం చట్టవిరుద్ధమే కాకుండా వారి ప్రాణాలకు ముప్పు కలిగించే ప్రమాదకర చర్య.పిల్లల భవిష్యత్తు వారితల్లిదండ్రులకే కాదు ..సమాజానికీ అమూల్యం.అందుకే తల్లిదండ్రులు, పాఠశాల నిర్వా హకులు తమ పిల్లలు ఎక్కడి వాహనాల్లో వెళ్తున్నారు, ఎలా తీసుకెళ్తున్నారు అన్నవిషయంపై అప్రమత్తంగా ఉండాలి. రవాణా నిబంధనలు ఉల్లంఘించే ఎవరిపైనా కఠిన చర్యలు తప్పవని విద్యార్థుల భద్రతను ప్రమాదంలో పడేసే ఇటువంటి నిరక్ష్యంపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ ఉండదని వనపర్తి పోలీసులు స్పష్టం చేస్తున్నారు.

## బాధితులకు సత్వర న్యాయం అందించాలి

(మొదటి పేజీ తరువాయి)

వాటిపై ప్రశ్నలు అడిగి, అవసరమైన సూచనలు, అందించారు. ఎస్సీ, ఎస్టీ సభ్యులు మాట్లాడుతూ పారదర్శకత, బాధ్యతాయుత సమర్పణ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అన్ని శాఖలుమరింతగా సమన్వయం చేసుకోవాలని కమిటీ సూచించింది. సమావేశంలో పాల్గొన్న ప్రతి సభ్యుడు తమ సలహాలు, అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అమరేందర్ దేవసహాయం, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, డి.ఎస్.పిబుర్రి శ్రీనివాసులు, ఎస్సీ,ఎస్టీ కులాల నుండి ప్రాతినిథ్యం సభ్యులు ఎల్లపోగు వెంకటస్వామి, చిననగల్లా పరశురాం, గుమ్మకొండ రాములు,వెల్టూరి రెణయ్య, కె.చందర్, రెడ్యా, ఆర్డీవోలు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి,మెంబర్ సెక్రెటరీ ఉమాపతి,అధికారిక కమిటీ సభ్యులు పిడిడిఆర్డిఏ చిన్న ఓబులేసు, జిల్లా లేబర్ అధికారి రాజ్ కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సంకోచం, భయం వద్దు

(మొదటి పేజీ తరువాయి)

ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ఏ అంశం పైన నైనా తమ సమస్యలు,అభిప్రాయాలు,సూచనలు రాత పూర్వ కంగా గాని,లేదా మాట్లాడి గాని ఎటువంటి సంకోచం,భయం లేకుండా చెప్పాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా తమ సమస్యలను ఎం.పి.డి.ఓ, తహశీల్దార్ కార్యాలయాల్లో గాని ఏర్పాటు చేసిన సజెషన్ బాక్స్ లలో కూడా తమ సమస్యలు,సూచనలు చెప్ప వచ్చని తెలిపార్ అన్ని మండల కేంద్రాల్లో ఈ కార్యక్రమం మండల విద్యా శాఖ అధికారులు,అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేసినట్లు తెలిపారు.ఉదయం 10గంటలకు కార్యక్రమం ప్రారంభమయింది.విద్యార్థులు అందరూ ఉత్సాహంగా ఈలిసెన్ టు చిల్డ్రన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.బాలబాలికల నుండి వ్రాత రూపంలో,వినడం ద్వారా వారు వెల్లడించిన అభిప్రాయాలను, ఎదుర్కొంటున్నసమస్యలనుక్రోడీకరించి జిల్లాకు పంపారు.వెల్లడించిన సమస్యల కు పరిష్కార మార్గాలు,బాలల హక్కుల రక్షణ, వేధింపుల నుండి రక్షణ,అన్ని విధాలుగా వారి సమగ్ర అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు.మండల పర్యవేక్షక అధికారులు, ఎం.పి.డి.ఓ.లు,తహశీల్దార్‌లు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటించాలి : ఎస్సై

**వీపనగండ్ల నవంబర్ 20, ప్రభాతవార్త;** మండల కేంద్రంలో ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ యూనియన్ బండ్ల స్టిక్కర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై పాల్గొని ఆటో యూనియన్ నాయకులతో కలిసి స్టిక్కర్ విడుదల చేశారు. గురువారం నాడు విడుదల చేసిన ఈ సందర్భంగా ఎస్సై కే. రాణి మాట్లాడుతూ ప్రతి ఒక్క డ్రైవర్ లైసెన్స్ బండ్ల ఫిట్నెస్ ఇన్సూరెన్స్ ఉండాలని అలాగే అతివేగం పోకూడదని ట్రాఫిక్‌రూల్స్ పాటించాలని నిరక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు జీపు కురుమయ్య, గౌరవ అధ్యక్షుడుఅశోక్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మీసాల వీర స్వామి, కార్యదర్శి వీరబాబు,కోశాధికారి రాంబాబు గౌడ్, శేఖర్ సాయి బాబు,రవి, సాయి,బాలకృష్ణ, మహేష్,జీప్ రాజు,శివ, ఆకుపో గల రాజు, దేవ శంకర్, రామస్వామి, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## పీయూలో వర్క్‌షాప్

### - వృత్తిపరమైన నైపుణ్యాలపై శిక్షణ

**మహబూబ్‌నగర్, నవంబర్ 20,ప్రభాతవార్త:** మోలానా ఆబుల్ కలాం ఆజాద్‌నేషనల్ ఉర్దూ యూనివర్శిటీ, హైదరాబాద్‌కి చెందిన సెంటర్ ఫర్ ప్రొఫెషనల్ డెవలప్మెంట్ ఆఫ్ ఉర్దూ మీడియం టీచర్స్, తెలంగాణ రాష్ట్ర ఎస్‌సీఈఆర్‌టీ సంయుక్త ఆధ్వర్యంలో, పాలమూరు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, మహబూబ్‌నగర్‌లోఉర్దూ మాధ్యమ ఉపాధ్యాయుల వృత్తిపరమైన నైపుణ్యాల అభివృద్ధి కోసం ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం81మంది ఉర్దూ మాధ్యమ ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యవక్తగా డైరెక్టర్ ప్రొఫెసర్ మోహమ్మద్ అబ్దుల్ సిద్ధిఖీ, ప్రొఫెసర్ ముజాఫర్ హుస్సేన్ ఖాన్, మోలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ కోఆర్డినేటర్ డాక్టర్‌బషీర్ అహ్మద్ విలువైన ఉపన్యాసాలు అందించారు. పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శి.రమేష్ బాబుగెస్ట్ ఆఫ్‌ఆనర్‌గా పాల్గొని ఉపాధ్యాయులకు ప్రేరణాత్మక సందేశం అందించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఆదేర్ల కరుణాకర్ రెడ్డి వర్క్‌షాప్‌నకు స్వాగతం తెలియజేశారు. కార్యక్రమం ముగింపులో డాక్టర్ జయా నాయక్ పాల్గొన్న అతిథులకు ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు.